RNI No.TELTEL/2016/68720

పోలీస్ నిఘా POLICE NIGAH తెలుగు దిన & మాస పత్రిక
పోలీస్ నిఘా POLICE NIGAH Web NEWS TV
రెండు తెలుగు రాష్ట్రాల్లో రిపోర్టర్స్ కావలెను
Contact : 9133613813

ప్రజలకోసం పోలీస్

# పోలీస్ నిఘా POLICE NIGAH

తెలుగు దినపత్రిక

Published from Rangareddy, (Circulated) by Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Sangareddy, Vikarabad, Medak, Siddipet, Karimnagar, Sirisilla(Vemulawada), Nizamabad, Warangal, Yadadri Bhonagiri, Nirmal, Adilabad

రిపోర్టర్లు కావలెను
పోలీస్ నిఘా POLICE NIGAH NEWS TV
TG-AP
తెలంగాణ - ఆంధ్రప్రదేశ్
- మండలాల వారీగా కావలెను
- ఎలాంటి టార్గెట్స్ ఉండవు
- సీనియర్లకు ప్రాధాన్యం
- కొత్తవారికి అవకాశం
- లోగో, ఐ.డి. కార్డు, ట్యాగ్
- వెహికల్ స్టిక్కర్ ఇవ్వబడును.
9133613813, 9642614994
@PoliceNigahNewsTv

రంగారెడ్డి | సంపుటి : 10 సంచిక : 176 | ఎడిటర్: కేమోజు శ్రీనివాస్ | మంగళవారం 31-03-2026 | వెల: రూ.5/- | పేజీలు: 8

## నక్సలిజం దాదాపు అంతమైంది

### లోక్‌సభలో అమిత్ షా బిగ్ స్టేట్‌మెంట్



న్యూఢిల్లీ, మార్చి 30 : కేంద్ర ప్రభుత్వం విధించిన గడువు రేపటితో ముగుస్తుండటంతో ఇంకా లొంగిపోని మావోయిస్టుల పరిస్థితిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలోనే దేశంలో మావోయిస్టుల నిర్మూలనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారంనాడు లోక్‌సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. బస్తర్‌లో దాదాపు నక్సలిజం అంతమైందని ఆయన ప్రకటించారు. బస్తర్ పరిధిలోని ప్రతి గ్రామంలో పాఠశాలలు ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణలో అనేకమంది మావోయిస్టు అగ్రనేతలు గడువుకు ముందే లొంగిపోయారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. నక్సల్స్ అందరూ ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలవాల్సిందేనని, వారికి మరో మార్గం లేదని స్పష్టం చేశారు. మొత్తం 30 మంది అగ్రనేతలు ఎన్‌కౌంటర్ అయ్యారని సభలో ప్రస్తావించారు. ఇప్పుడు భారత్ మావోయిస్టు రహిత దేశమని తెలిపారు. బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం చెబుతామని, ఆయుధాలను వీడికపోతే అంతుచూస్తామని అమిత్ షా లోక్‌సభ వేదికగా మాస్ వార్నింగ్ ఇచ్చారు.

**నక్సలిజం నశించాలని గిరిజనుల ఆకాంక్ష..**

కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్లు అధికారంలో ఉన్నా ఆదివాసీల జీవితాల్లో మార్పు రాలేదని.. వారితోనే దేశంలో నక్సలిజం పెరిగిందని అమిత్ షా విమర్శించారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చాకే వారి జీవితాల్లో మార్పులు వచ్చాయని అన్నారు. ఆదివాసీ, గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించామని, ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు మెరుగుపరిచామని తెలిపారు. భారత్‌ను నక్సల్ రహిత దేశంగా మార్చామని, గిరిజన యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించామని గుర్తుచేశారు. గత 12 ఏళ్లలో ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక వసతులు పెరిగాయని, నక్సలిజం నశించాలని గిరిజనులు కూడా కోరుకుంటున్నారని అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

**వాళ్లవి విదేశీ సిద్ధాంతాలు..**

మావోయిస్టుల నిర్మూలనలో ప్రజలు కూడా ప్రభుత్వానికి అండగా నిలిచారని తెలిపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులకు ఈ సందర్భంగా ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. ఇప్పుడు ప్రతి ఒక్కరూ అభివృద్ధినే కోరుకుంటున్నారని, హింసను కాదని హితవు పలికారు. ఎందరో భద్రతా సిబ్బందిని నక్సలైట్లు పొట్టన పెట్టుకున్నారని, వారి అజెండాలో అభివృద్ధి లేదని, కేవలం ఉనికి కోసమే పోరాడుతున్నారని మండిపడ్డారు. తాను బస్తర్ యువకులను కలిశానని, వారంతా నక్సలిజాన్ని వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో నక్సలిజానికి తావులేదని, నక్సలైట్లను భగత్ సింగ్, బిర్సాముండాలతో పోల్చకూడదని వ్యాఖ్యానించారు. ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారని ప్రశ్నించారు. నక్సలైట్లు తమ సిద్ధాంతాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నారని, వారికి భారతీయులెవరూ ఆదర్శం కాదని, కేవలం మావో మాత్రమే ఆదర్శమని అమిత్ షా ఎద్దేవా చేశారు.




తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థలపై 'కాగ్' బాంబ్ 8లో

## కేసీఆర్ వల్లే నాకు గుర్తింపు వచ్చింది

- రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం తెలిసింది
- కేసీఆర్‌ను గృహ నిర్బంధం చేశారు!
- నియోజకవర్గాల పునర్విభజనను 50% సీట్ల ప్రాతిపదికన చేస్తే దక్షిణ భారతదేశానికి అన్యాయం
- దక్షిణ భారత ప్రజల కోసం లక్ష్మణ్ రాజీనామా చేయాలి
- రాష్ట్ర ప్రజలందరికీ త్వరలో క్యాన్సర్ పరీక్షలు
- పేదలందరికీ ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయి
- మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్ చాట్



హైదరాబాద్, మార్చి 30 (పోలీస్ నిఘా) : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్లే తనకు గుర్తింపు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ లేకపోతే తాను చేసిన మంచి పనులు ప్రజలకు తెలిసేవి కాదని చెప్పారు. రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం తెలిసిందని చెప్పుకొచ్చారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై మాట్లాడారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకొంటున్నారని అందరూ అంటున్నారని.. ఆయన్ను గృహ నిర్బంధం చేశారని తనకు అనుమానంగా ఉందన్నారు.

**ఎంపీ లక్ష్మణ్ రాజీనామా చేయాలి..!**

దేశంలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఏదేదో మాట్లాడుతున్నారని.. తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెడతామని ఆయన అంటున్నారని మండిపడ్డారు. మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టరా? అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనను 50 శాతం సీట్ల ప్రాతిపదికన చేస్తే దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ దీనిపై వితండవాదం చేస్తున్నారని ఆగ్రహించారు. 50 శాతం సీట్లు పెంచుతున్నామని చెప్పినా ఉత్తర భారతదేశానికి నేరుగా లాభం జరుగుతుందని ఆరోపించారు రేవంత్ రెడ్డి. రాజకీయంగా అవసరం ఉన్నప్పుడే సౌత్ ఇండియాను పట్టించుకోవడం లేదని.. ఇక నియోజకవర్గాల పునర్విభజన జరిగితే సౌత్ ఇండియా అవసరం లేకుండా పోతుందని విమర్శించారు.

**రాజకీయ పార్టీల సమస్య కాదు..**

ఇది పార్టీల సమస్య కాదని.. సౌత్ ఇండియా, ప్రజా సమస్యని చెప్పుకొచ్చారు. దక్షిణ భారత ప్రజల కోసం లక్ష్మణ్ రాజీనామా చేయాలని.. సౌత్, నార్త్ మధ్య అంతరం పెరగొద్దని హితవుపలికారు. తిరుగులేని పాలన వస్తే నియంతృత్వం వస్తుందని.. అది జరగటానికి వీల్లేదని తేల్చి చెప్పారు. దేశంలో బ్రూటల్ మెజార్టీ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని.. బీజేపీ నాయకులు దీనిపై అవగాహన తెచ్చుకోవాలని హితవుపలికారు. బాగా పని చేస్తున్న సౌత్ ఇండియాను శిక్షించాలని చూస్తున్నారని మండిపడ్డారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు తాను కేరళలో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.

**త్వరలో క్యాన్సర్ పరీక్షలు..**

రాష్ట్ర ప్రజలందరికీ త్వరలో క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తామని భరోసా కల్పించారు రేవంత్ రెడ్డి. పంట మార్పిడి విషయంలో రైతులపై ఒత్తిడి తీసుకురామని.. వారికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చే సన్న బియ్యం కోసం రూ.14,560 కోట్లు ఖర్చు పెడుతున్నామని, దాంట్లో కోతలు పెట్టమని స్పష్టం చేశారు. సన్న బియ్యం పక్కదారి పట్టడం లేదని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యంతో అసెంబ్లీలో అందరికీ మంచి భోజనం పెట్టారన్నారు. పేదలందరికీ ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని.. తాము మాత్రం వరి వేస్తే బోనస్ ఇస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. తనకు, కేసీఆర్‌కు పోలిక లేదని.. ఎన్నికల వేళ తాము ఏం చెప్పామో అదే చేస్తున్నట్లు తేల్చి చెప్పారు. కేసీఆర్ చెప్పిన దానికి చేసిన దానికి సంబంధం లేదని.. ఆయన ఉండటం వల్లే తనకు పేరొచ్చిందని ఎద్దేవా చేశారు రేవంత్. అన్ని పథకాలు కలిపితేనే ప్రజాపాలన అని, రైతులకు అవగాహన కల్పించడంలో మీడియా కీలకపాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మీడియా సామాజిక బాధ్యత తీసుకోవాలని సూచించారు. రూ. 500ల గ్యాస్ విధానంలో ఎలాంటి మార్పులు లేవని గుడ్ న్యూస్ చెప్పారు. కేంద్రం సెస్ పేరుతో వసూలు చేస్తున్న డబ్బులు రాష్ట్రానికి ఇవ్వడం లేదని.. 34 శాతం మాత్రమే తిరిగి ఇస్తున్నారని మండిపడ్డారు. కేంద్రానికి నచ్చిన రాష్ట్రాలకు మాత్రమే సెస్ ఇస్తున్నారని ఆరోపించారు రేవంత్ రెడ్డి.

## మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగిపోండి..!

### డీజీపీ శివధర్ రెడ్డి లాస్ట్ కాల్



హైదరాబాద్, మార్చి 30 (పోలీస్ నిఘా) : అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు హింసా మార్గాన్ని విడనాడి, జనజీవన స్రవంతిలో కలిసి గౌరవప్రదమైన జీవితం కొనసాగించాలని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విధించిన డెడ్‌లైన్ మార్చి 31తో ముగియనున్న నేపథ్యంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టు అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ్ రావు ఆరోగ్యం క్షీణించిందని తమకు సమాచారం ఉందని వెల్లడించారు. 'గణపతి గారు వెంటనే లొంగిపోవాలి. ఆయన లొంగిపోతే ప్రభుత్వ ఖర్చులతోనే పూర్తిస్థాయిలో మెరుగైన వైద్యం అందిస్తాం'అని భరోసానిచ్చారు. గణపతితో పాటు అజ్ఞాతంలో ఉన్న మరో ఏడుగురు ముఖ్య నేతలు కూడా వెంటనే లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రతి ఒక్కరికీ పునరావాసం కల్పించాం..**

గత రెండేళ్ల కాలంలో సుమారు 721 మంది మావోయిస్టులు లొంగిపోయారని డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు. సరెండర్ అయిన ప్రతి ఒక్కరికీ హోదాలతో సంబంధం లేకుండా ప్రభుత్వం తరఫున అన్ని రకాల ప్రయోజనాలతో పాటు మెరుగైన పునరావాసం కల్పించామని ఆయన గుర్తు చేశారు. ఆయుధాలు వీడి వస్తే, సమాజంలో తలెత్తుకుని జీవించేలా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. కాగా, మావోయిస్టులకు కేంద్ర ప్రభుత్వం విధించిన గడువు రేపటితో ముగియనుంది. ఈ నేపథ్యంలో అజ్ఞాతంలో ఉన్న వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని లొంగిపోవాలని డీజీపీ శివధర్ రెడ్డి మరోసారి మీడియా ద్వారా స్టేట్‌మెంట్ ఇచ్చారు.

## ప్రకటన



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా **అంజలయ్య** అనే వ్యక్తిని **పోలీస్ నిఘా పత్రిక** నుండి తొలగించబడినది. అంజలయ్య వ్యక్తితో వాణిజ్య ప్రకటనలు మరియు ఎలాంటి లావాదేవీలు జరిపిన పోలీస్ నిఘా పత్రిక యాజమాన్యం బాధ్యత వహించదు.

## కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రూ.లక్ష కోట్ల ప్రజాధనం వృథా

### కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్



న్యూఢిల్లీ, మార్చి 30 : కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ సోమవారం రాజ్యసభలో సంచలన వ్యాఖ్యలు చేశారు. రూ. లక్షల కోట్ల ప్రజాధనం వృథాగా నీళ్లలో పోశారని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం వైఫల్యానికి ప్లానింగ్, డిజైన్ లోపాలే కారణమని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా చేపట్టాలంటూ రాజ్యసభలో కేంద్రాన్ని బీఆర్ఎస్ ఎంపీ సురేశ్ రెడ్డి కోరారు. ఈ నేపథ్యంలో కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్ పైవిధంగా స్పందించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల కుంగుబాటుపై ఎన్డీఎస్ఏ నివేదికను ఈ సందర్భంగా ఆయన ఉటంకించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలను కేంద్ర బృందం అధ్యయనం చేస్తోందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్ నిధుల వినియోగంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందంటూ తెలంగాణ ప్రభుత్వంపై కేంద్రమంత్రి సి.ఆర్.పాటిల్ ధ్వజమెత్తారు. రాష్ట్రం వద్ద రూ.873 కోట్లు ఉన్నా.. మూడేళ్లలో ఖర్చు చేసింది కేవలం రూ.194 కోట్లేనని ఆయన గుర్తు చేశారు. మూడేళ్లుగా ఒక్క కొత్త స్కీమ్ ప్రతిపాదన కూడా తెలంగాణ ప్రభుత్వం నుంచి రాలేదని కేంద్ర మంత్రి సి.ఆర్.పాటిల్ పెదవి విరిచారు. మరోవైపు తెలంగాణకు చెందిన రాజ్యసభ్య సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిపై సీబీఐ చే విచారణ జరిపించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

## త్వరలో ఒప్పందం కుదరకపోతే.. సర్వనాశనమే: ట్రంప్ స్ట్రాంగ్ వార్నింగ్



వాషింగ్టన్, మార్చి 30 : ఇరాన్ వీలైనంత త్వరగా ఒప్పందం చేసుకుని, హర్మూజ్ జలసంధిని తెరవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. త్వరగా ఒప్పందం కుదుర్చుకోకపోతే.. ఇరాన్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, చమురు క్షేత్రాలు, ఖర్గ్ ద్వీపాన్ని తుడిచిపెట్టేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ఈమేరకు ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. "ఇరాన్‌లో మా సైనిక కార్యకలాపాలను ముగించేందుకు తీవ్రమైన చర్చలు జరుపుతున్నాం. ఇప్పటివరకు గొప్ప పురోగతి లభించింది. కానీ.. ఏ కారణాలతోనైనా త్వరలో ఒప్పందం కుదరకపోతే, హర్మూజ్ జలసంధిని వెంటనే తెరవకపోతే.. ఇరాన్‌లోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, చమురు క్షేత్రాలు, ఖర్గ్ ద్వీపాన్ని, అన్ని డీశాలినేషన్ ప్లాంట్లను పేల్చివేసి.. సర్వనాశనం చేస్తాం. 47 ఏళ్ల భయంకర పాలనలో ఇరాన్ చేతిలో హతమైన ఎంతోమంది అమెరికన్ సైనికులు, ఇతరుల పేరిట ప్రతీకారంగా ఈ దాడులు చేపడతాం" అని హెచ్చరించారు.

## పొంగులేటిని బర్తరఫ్ చేయాలని గవర్నర్‌ను కోరాం: కేటీఆర్

హైదరాబాద్, మార్చి 30 (పోలీస్ నిఘా) : ప్రతిపక్షాన్ని సీఎం రేవంత్‌రెడ్డి బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అంశంలో సభా సంఘం వేయాలని కోరితే సీఐడీని అడ్డుపెట్టుకుని మంత్రి పొంగులేటిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పార్టీ నేతలతో కలిసి లోక్‌భవన్‌లో గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కేటీఆర్ కలిశారు. ఈ సందర్భంగా పొంగులేటిపై ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ పెద్దలే గద్దలుగా మారి అవినీతికి పాల్పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని.. స్వతంత్ర విచారణకు ఆదేశించాలని కోరినట్లు చెప్పారు. మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలని గవర్నర్‌ను కోరామన్నారు.

**రూ.కోట్లు విలువ చేసే భూములపై మంత్రి పొంగులేటి కన్ను: కేటీఆర్**

రాష్ట్రంలో భూ కబ్జాలు పెరిగిపోయాయని.. అధికారాన్ని అడ్డుపెట్టుకుని దౌర్జన్యంగా భూములు లాక్కుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో రూ.కోట్లు విలువ చేసే భూములపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కన్నుపడిందన్నారు.



పొంగులేటి కుమారుడు కబ్జాకు యత్నించారని ఆరోపణలు ఉన్న భూమిని మాజీ మంత్రి హరీశ్‌రావు, నేతలతో కలిసి కేటీఆర్ సందర్శించారు. వట్టినాగులపల్లిలో 1967 నుంచి సతీష్ షా, కుటుంబ సభ్యులకు భూములు ఉన్నాయని.. వాటి విలువ దాదాపు రూ.1400 కోట్లు అని కేటీఆర్ చెప్పారు. ఈ భూములను చేజిక్కించుకోవాలని పొంగులేటి చూశారని.. యజమానులు సతీష్‌షా, పల్లవి తదితరులు అంగీకరించకపోవడంతో బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. సతీష్‌షా, పల్లవికి అండగా ఉంటామని చెప్పారు. భూదాహంతో అమాయకులను వేధిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు.

## శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల ఆందోళన.. సస్పెన్షన్



హైదరాబాద్, మార్చి 30 (పోలీస్ నిఘా) : తెలంగాణ శాసనమండలి నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు సస్పెండ్ అయ్యారు. మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, తాతా మధు సహా బీఆర్ఎస్ సభ్యులను ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సస్పెండ్ చేశారు. సస్పెండ్ అయినప్పటికీ బీఆర్ఎస్ సభ్యులు సభలోనే ఉండి నిరసనకు దిగారు. సీట్లపైకి ఎక్కి మరీ నిరసన తెలపడంతో వారిని మార్షల్స్ అడ్డుకున్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నినాదాలు చేశారు. బీఆర్ఎస్ సభ్యులను బయటకు పంపాలని మార్షల్స్‌కు ఛైర్మన్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో మార్షల్స్, బీఆర్ఎస్ సభ్యుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. 'గెటవుట్' అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై ఛైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీలాంటి వారు సభకు రావడం సరికాదు. పెద్దల సభ గౌరవం కాపాడాలి' అని ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

## ఒక మధ్య తరగతి అమ్మాయి

# ఆకాశమే హద్దుగా విజయం

**బెంగళూరు స్థాయిలో మెరిసిన ఖమ్మం ఆణిముత్యం**

**అర్వపల్లి అఖిల నాగ రమ్య**






ఖమ్మం, మార్చి 30 (పోలీస్ నిఘా) : నగరంలో నివాసముంటున్న అర్వపల్లి నగేష్ తన మధ్యతరగతి కుటుంబం సమేతంగా నివాసం ఉంటూ, ఇద్దరు ఆడపిల్లలు అనే భావన లేకుండా చదివించడం జరిగింది. అదే పట్టుదల ఉంటే ఆకాశమే హద్దు అని, పేదరికం చదువుకు అడ్డుకాదని ఖమ్మం నగరానికి చెందిన అర్వపల్లి అఖిల నాగ రమ్య నిరూపించింది. అఖిల నాగ రమ్య జాతీయ స్థాయిలో నిర్వహించిన సి.ఎం.ఎ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి, బెంగళూరు స్థాయిలో తన సత్తా చాటింది. తద్వారా తన తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలాన్ని అందించి, ఖమ్మం జిల్లా పేరు మారుమోగేలా చేసింది. అఖిల నాగ రమ్య నగరంలోని, మామిళ్ళ గూడెంలో నివాసముంటున్న అర్వపల్లి నగేష్ – శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె, వీరిది ఒక మధ్య తరగతి కుటుంబం, ఉన్న దాంట్లోనే సర్దుకుంటూ, నగేష్ తన ఇద్దరు కుమార్తెలను, ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని, సంకల్పించారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో అఖిల ను, మామిళ్ళగూడెం లోని, మౌంట్ ఫోర్ట్ స్కూల్‌లో చేర్పించారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివిన అఖిల, పదవ తరగతిలో 9.5 జి.పి.ఏ (సుమారు 960 పైగా మార్కులు) సాధించి, పాఠశాల టాపర్‌గా నిలిచింది. అనంతరం సాహితి జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన అఖిల, ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో 9.5 జి.పి.ఏ తో అగ్రస్థానంలో నిలిచింది. చదువుపై ఆమెకున్న అంకితభావాన్ని గుర్తించిన తల్లిదండ్రులు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఆమెను గుంటూరులోని ప్రముఖ 'మాస్టర్ మైండ్' కాలేజీలో సి.ఎం.ఎ కోర్సులో చేర్పించారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించి, బెంగుళూరు లో జరిగిన గౌరవప్రదమైన వేదికపై ప్రశంసలు అందుకుంది. తల్లిదండ్రుల కష్టం నా విజయ రహస్యం, అంటూ, ఈ సందర్భంగా అఖిల నాగ రమ్య ఉద్వేగంతో మాట్లాడుతూ, తన విజయానికి ప్రధాన కారణం తన తల్లిదండ్రుల నిరంతర శ్రమ అని, పేర్కొన్నారు. మా నాన్న పడే కష్టం, మా అమ్మ ఇచ్చే ప్రోత్సాహం నన్ను, ఈ స్థాయికి చేర్చాయి. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి, నేను ఈరోజు బెంగుళూరు స్థాయిలో గుర్తింపు పొందడం కేవలం నా తల్లిదండ్రుల త్యాగమే. వారికి నా విజయం అంకితం అని ఆనంద బాష్పాలతో తెలియజేసింది. సమాజానికి స్ఫూర్తి. బెంగుళూరు స్థాయిలో ప్రతిభ చాటడం ద్వారా అఖిల నాగ రమ్య ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. సంకల్పం ఉంటే ఎంతటి కష్టాన్నైనా అధిగమించి ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ఆమె నిరూపించింది. అఖిల సాధించిన ఈ ఘనత పట్ల, తన చెల్లెలు అయిన యువ నాగ శ్రీ కూడా, గుంటూరు లో చార్టెడ్ అకౌంట్ కోర్సులో విద్యను అభ్యసించడం, అక్క బాటలోనే చెల్లె కూడా అంటూ, స్థానికులు, ఉపాధ్యాయులు, ఆమె బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ, శుభాకాంక్షలు తెలిపారు.

---

## అక్రమ అరెస్టులతో ఉద్యమకారులను ఆపలేరు

**జర్నలిస్ట్ కేపీ, మాజీ జెడ్పీటీసీ వెంకట్రాంరెడ్డిల అరెస్టు**

**అసెంబ్లీ ముట్టడి కోసం షాద్ నగర్ పోలీసుల ముందస్తు చర్యలు**

**ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేరేందుకు జైలుకెళ్ళడానికైనా సిద్ధమే**

**స్వరాష్ట్రంలో అరెస్టులు సిగ్గు చేటు**









రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ , మార్చి 30 (పోలీస్ నిఘా) : తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆరోపిస్తూ ఈనెల 30న అసెంబ్లీని ముట్టడిస్తామని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల పిలుపుకు ప్రభుత్వం స్పందించి ముందస్తు చర్యలను చేపట్టింది. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ పోలీసులు తెలంగాణ ఉద్యమకారులను అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు,మాజీ జెడ్పిటిసి పి వెంకటరామ్ రెడ్డి,సీనియర్ జర్నలిస్టు వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఎండి ఖాజాపాషా (కేపి)లను ముందస్తు అరెస్టులు చేశారు. వారి ఇళ్ల వద్ద నుండి అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇంటెలిజెన్స్ వర్గాల నివేదిక ప్రకారం స్థానిక పోలీసులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విఫలం చేసేందుకు పలువుని అరెస్టు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు,కాంగ్రెస్ నాయకుడు పి. వెంకట్రాంరెడ్డి, జర్నలిస్ట్ కేపీలు పోలీస్ స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించింఛాయనీ, అధికారంలోకి రావడానికి ముందు తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు, హెల్త్ కార్డులు, 250 చదరపు గజాల ఇంటి స్థలం, రూ.25 వేల గౌరవ పెన్షన్ అందజేస్తామని, అధికారంలోకి వచ్చాక వారిని విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. ఉద్యమకారులకు సంక్షేమ ఫలాలు దక్కడానికి తాము జైలుకు వెళ్లడానికైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. స్వరాష్ట్రంలో ప్రభుత్వం ఉద్యమకారులకు భయపడి అరెస్టులకు పాల్పడడం హాస్యాస్పదమని అన్నారు.

---

## కమ్యూనిస్టు పార్టీలోనే సామాన్యులకు గౌరవం: నారాయణ

**కమ్యూనిస్టు పార్టీ ఆదరణ మరువలేనిది మేయర్ గణేష్**

**కొత్తగూడెం మేయర్‌కు ఘన సన్మానం**




ఖమ్మం, మార్చి 30 (పోలీస్ నిఘా) : కమ్యూనిస్టు పార్టీలోనే సామాన్యులకు గౌరవం ఉంటుందని మారిన రాజకీయ సామాజిక పరిస్థితుల్లో సామాన్యులకు సైతం ఉన్నత పదవులు కమ్యూనిస్టు పార్టీలోనే లభిస్తాయని హేమంతరావు తెలిపారు. ఎన్నికలు అంటేనే డబ్బు ఖర్చు చేయడం సామ దాన దండోపాయాలకు వేదికగా మారిన ఈ రోజుల్లో సామాన్యమైన వ్యక్తిని మేయర్ను చేసి కమ్యూనిస్టు పార్టీ పేదల పక్షమేనని రుజువు చేసిందన్నారు. ఇటీవల జరిగిన కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ పక్షాన మేయర్గా ఎన్నికైన మూడ్ గణేష్ను సిపిఐ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ అంకితభావంతో పనిచేస్తూ కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు, బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కమ్యూనిస్టు పార్టీ ఎజెండా అని అందుకు అనుగుణంగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు ప్రణాళికాబద్ధ కార్యాచరణ, అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలన్నారు. సన్మాన గ్రహీత మూడ్ గణేష్ మాట్లాడుతూ సామాన్యమైన కార్యకర్తగా ఉన్న తనకు కమ్యూనిస్టు పార్టీ ఒక అద్భుత అవకాశాన్ని కల్పించిందని నాలాంటి సామాన్యులకు అవకాశాలు ఇచ్చి ఉన్నత స్థానాలకు చేర్చడం కమ్యూనిస్టు పార్టీలోనే సాధ్యమన్నారు. తనకు వచ్చిన ఈ అవకాశంతో పేదల అభ్యున్నతికి ముఖ్యంగా కొత్తగూడెం కార్పోరేషన్ అభివృద్ధికి శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాతో కలిసి కృషి చేస్తానన్నారు. సిపిఐ జిల్లా సమితితో పాటు వివిధ మండల సమితులు, ప్రజా సంఘాలు మేయర్ గణేష్ తో పాటు విజయంలో కీలక భూమిక పోషించిన ఎస్ కె సాబీర్ పాషాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ జాతీయ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు కె. నారాయణ, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రజా –సంఘాల బాధ్యులు, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

---

## ప్రజావాణి అర్జీల పరిష్కారానికి

# వెంటనే చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**ప్రజావాణి కార్యక్రమానికి 138 అర్జీలు**



హనుమకొండ, మార్చి 30 (పోలీస్ నిఘా) : ప్రజావాణి అర్జీలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు అదనపు కలెక్టర్ ఎన్. రవి లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ స్వీకరించారు. అర్జీలను అందిస్తూ ప్రజలు సమస్యలపై వివరాలు తెలియజేయగా కలెక్టర్ ఓపికగా విన్నారు. ప్రజావాణి సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే జిల్లా అధికారులతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 138 అర్జీలు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి జిల్లా రెవెన్యూ అధికారి సత్య పాల్ రెడ్డి, డీఆర్డీవో మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

---

## విజయవంతగా కొనసాగుతున్న మా ఆరోగ్య కార్యక్రమం

**- డా. రేవతి రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కార్యక్రమం**

**- సోమవారం రోజు 19 మంది బాలికలకు వ్యాక్సిన్**



శంకర్ పల్లి , మార్చి 30 (పోలీస్ నిఘా) : శంకర్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బాలికల కోసం నిర్వహించిన హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది.సోమవారం రోజు నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 19 మంది బాలికలు వ్యాక్సిన్ పొందినట్లు మెడికల్ ఆఫీసర్ డా. రేవతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాలికల ఆరోగ్య రక్షణలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని, ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఇది సమర్థవంతమైన రక్షణను అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమం వచ్చే 90 రోజుల పాటు కొనసాగనున్నందున అర్హత కలిగిన బాలికలంతా ఈ అవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, మా ఆరోగ్య కార్యక్రమాలు విజయవంతం కావడానికి సహకారం అందించిన పత్రిక ప్రతినిధులకు డా. రేవతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సహకారంతో మరింత మెరుగైన ఆరోగ్య సేవలను అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

## అట్టహాసంగా జరిగిన చేవెళ్ల బార్ అసోసియేషన్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



చేవెళ్ల, మార్చి 30 (పోలీస్ నిఘా) : చేవెళ్ల జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం మధ్యాహ్నం నూతన అధ్యక్షులు పాటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు న్యాయమూర్తి బృంగి శ్రీనివాసులు, సీనియర్ సివిల్ న్యాయమూర్తి దశరథ రామయ్య, జూనియర్ సివిల్ న్యాయమూర్తి విజయకుమార్ ఉపాధ్యాయ మాట్లాడుతూ కక్షిదారులకు సత్వర మరియు ఖచ్చితమైన న్యాయ సేవలు అందించడానికి చక్కటి బార్ మరియు బెంచ్ రిలేషన్ కొనసాగించవలసిన అవసరం పాలకవర్గంతో పాటు, బార్ సభ్యులపై ఉందని, న్యాయవ్యవస్థ పట్ల ప్రజలకు నమ్మకం కలిగేలా వ్యవహరించాలని అన్నారు. సీనియర్ న్యాయవాది రాంరెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల కోర్టుకు రంగారెడ్డి జిల్లాలో ప్రత్యేక స్థానం ఉందని సుమారు 40 సంవత్సరాల క్రితం మున్సిఫ్ కోర్టుగా నలుగురు న్యాయవాదులతో ఏర్పడిన కోర్టు ఈరోజు జిల్లా కోర్టుగా 151 మంది సభ్యులతో నడవడం చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి సూచికగా పేర్కొన్నారు. న్యాయవాదులు నూతన పాలకవర్గం మరియు గత పాలకవర్గం కు పూలమాలలు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

---

## రద్దు చేసిన కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి




**లేబర్ కోడ్ల రద్దుకై ఏప్రిల్ ఒకటిన బ్లాక్ డే**

**అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు**

ఖమ్మం, మార్చి 30 (పోలీస్ నిఘా) : రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను వెంటనే పునరుద్ధరించాలని అఖిలపక్ష కార్మిక సంఘాల –నాయకులు డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని కోరుతూ అఖిలపక్ష సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ ఒకటిన దేశవ్యాప్త బ్లాక్డే నిర్వహించనున్నట్లు సంఘాల నాయకులు తెలిపారు. ఖమ్మం గిరిప్రసాద్ భవన్లోని ఏఐటియుసి కార్యాలయంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ అధ్యక్షతన అఖిలపక్ష కార్మిక సంఘల సంయుక్త –సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ గత 100 ఏళ్లుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను పూర్తిగా రద్దు చేసి వాటి స్థానంలో కార్మికులకు వ్యతిరేకంగా యాజమాన్యాలకు అనుకూలంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందన్నారు. కార్మిక చట్టాలలో అతి ముఖ్యమైన పారిశ్రామిక వివాదాల చట్టం, ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ యాక్ట్ 1926, పారిశ్రామిక ఉపాధి (స్టాండ్ ఆర్డర్స్) చట్టం, 1946 పారిశ్రామిక వివాదాల చట్టం 1947 తదితర చట్టాలను పూర్తిగా రద్దు చేసి వాటి స్థానంలో తీసుకువచ్చిన పారిశ్రామిక సంబంధాల కోడ్ 2022లో అన్ని అంశాలు ఉన్నట్లుగానే కనిపిస్తాయని కానీ అవి ఆచరణకు సాధ్యం కావని వారు తెలిపారు. మోడీ ప్రభుత్వం భవిష్యత్తులో పర్మినెంట్ ఉద్యోగాలు లేకుండా కాలపరిమితితో కూడిన ఉద్యోగాలను –సృష్టిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నివీర్, అగ్నిపథ్ లాంటి పథకాలతో ఈ విధానాలకు శ్రీకారం చుట్టిందన్నారు. పారిశ్రామికవేత్తల ఆదేశాల మేరకు 12 గంటల పనివిధానాన్ని ప్రవేశపెట్టి బిజెపి పాలిత రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్నాటకలో ఆమోదింపజేశారని వారు విమర్శించారు. దీని ఫలితంగానే కర్నాటక ప్రజలు ఆగ్రహానికి గురై అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చిందన్నారు. మోడీ కార్మిక వ్యతిరేక నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు భారతదేశ వ్యాప్తంగా ఏప్రిల్ ఒకటిన బ్లాక్ ను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. అందులో భాగంగా బుధవారం ఉదయం 10 గంటలకు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో నిరసన బ్లాక్డేను –నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. విష్ణువర్ధన్, ఐఎన్టియుసి టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కల రామకృష్ణ, ఉపాధ్యక్షులు సిద్దెల నగేష్, టియుసిఐ రాష్ట్ర నాయకులు సివై పుల్లయ్య, కె. శ్రీనివాస్, ఐఎఫ్‌యు జిల్లా –అధ్యక్షులు సుభాని, జిల్లా నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

---

## సర్వాంగ సుందరంగా యాదగిరిగుట్ట అభివృద్ధి

**యాదగిరిగుట్ట మున్సిపల్ బడ్జెట్ ప్రత్యేక సమావేశంలో తీర్మానం**

**మున్సిపల్ చైర్మన్ గుల్లపల్లి వాణి భరత్**



యాదగిరిగుట్ట, మార్చి 30 (పోలీస్ నిఘా) : యాదగిరిగుట్టను సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్ అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో సమస్యలు పరిష్కరించేందుకు మున్సిపల్ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ అన్నారు. ఆమె అధ్యక్షతన 2026–27 సంవత్సరం యొక్క బడ్జెట్ అంచనా సమావేశం అనురాగ్ జయంతి, జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి సమీక్ష నిర్వహించినారు.జనరల్ ఫండ్ ఆదాయం 6.83 కోట్లు, ప్రభుత్వ గ్రాంట్లు ద్వారా ఆదాయం 18.90కోట్లు మొత్తం ఆదాయం 25.73 కోట్లు.చార్లెస్ 1.20 కోట్లు, పారిశుద్ధ్య నిర్వహణ 1.16, గ్రీన్ బడ్జెట్ 0.57 కోట్లు, వాటర్ సప్లై నిర్వహణ 0.46 కోట్లు, పరిపాలన ఖర్చు 0.52 కోట్లు, ప్రజా సౌకర్యాలు 0.23 కోట్లు, వార్డు వారీగా అభివృద్ధి ఖర్చు 0.28 కోట్లు మరియు ఇతర ఖర్చులు మొత్తం ఖర్చు 6.60 కోట్లకు బడ్జెట్ ను కమిటీ ముందు ప్రవేశపెట్టగా, అట్టి బడ్జెట్ ను హాజరు అయిన సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించినారు.

## యాదగిరిగుట్ట పిహెచ్సిలో ఉచిత వైద్య శిబిరం



యాదగిరిగుట్ట, మార్చి 30 (పోలీస్ నిఘా) : యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరి పల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా ఆరుగురు వైద్య నిపుణుల జనరల్ ఫిజీషియన్ చిన్న పిల్లల డాక్టర్ కంటి డాక్టరు దంత వైద్య నిపుణులు,స్త్రీ వైద్య నిపుణులు ఎముకల వైద్యులు క్యాంపులో అన్ని గ్రామాల ప్రజలు వారికి కావలసిన వైద్య పరీక్ష నిర్వహించి హెల్త్ సమస్యలపై డాక్టర్స్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ క్యాంపును మున్సిపల్ చైర్మన్ వాణి భరత్ గౌడ్ ప్రారంభించారు. ఈ క్యాంపులో మున్సిపల్ కౌన్సిలర్ 207 మంది ప్రజలు హెల్త్ క్యాంపులో హెల్త్ చెకప్ చేయించుకొని మందులు ఉచితంగా పొందారు.ఈ క్యాంపులో స్త్రీలు ఎక్కువగా ఆరోగ్య సమస్యలతో రావడం జరిగిందన్నారు. ఈ క్యాంపు లో వైస్ చైర్మన్ బర్గే రమ్య రామచందర్, కౌన్సిలర్లు బోడ రాధా సురేష్ బూడిద మధు కా టబత్తిని స్వప్న ఆంజనేయులు డాక్టర్ యశోద నీతు జనరల్ ఫిజీషియన్,శ్రీజ, రాశి స్త్రీ వైద్య నిపుణులు నబీలా, శ్వేత పావని మెడికల్ ఆఫీసర్, హరీష్, అనిత వెంకటయ్య కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సూపర్వైజర్స్, సిస్టర్స్ వైద్య సిబ్బంది వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


పోలీస్ నిఘా

సంపాదకీయం | మంగళవారం | 31 మార్చి 2026

# యుద్ధాలకు స్వస్తి పలకాలి

ఇప్పుడు సాగుతున్న యుద్ధాలకు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ యుద్ధాలు శాశ్వతం కావడం ప్రపంచ దేశాలు ఎంత సంక్షోభంతో అల్లాడుతున్నాయో మనం చూస్తున్నాం. ఇరాన్, లెబనాన్, పశ్చిమాసియాలోని డజను అరబ్ దేశాల్లో క్షిపణులు, డ్రోన్లతో బాంబుల దాడులు ఏమాత్రం తగ్గడం లేదు. ఏప్రిల్ 6 వరకు ఇరాన్ అణుశక్తి ప్లాంట్లపై దాడులు జరపబోమని అమెరికా తాత్కాలిక విరామం ప్రకటించింది. గాజాలో శిధిలమైన జీవితాలను నిలబెట్టుకోడానికి అక్కడి జనం పోరాడుతుంటే, ఉక్రెయిన్‌లో భౌగోళిక రాజకీయ ఆధిపత్యం కోసం సైన్యాలు యుద్ధం సాగిస్తున్నాయి. గాజా విధ్వంసం 'ప్రపంచం మరిచిపోతున్న యుద్ధం'గా మారుతుండగా, ఉక్రెయిన్ యుద్ధం నిరంతర మారణహోమంగా కొనసాగుతోంది. ఇరాన్ సార్వభౌమత్వాన్ని ఇజ్రాయెల్ అమెరికా తిరస్కరించడం వల్ల ఇరాన్ యుద్ధానికి దారి తీసి చమురు, గ్యాస్ రవాణా స్తంభించింది. దీనికి ప్రపంచమంతా మూల్యం చెల్లించుకోవలసి వస్తోంది. ఈ పరిణామాలే కనుక లేకుంటే సోమాలియాలో జరిగిన సైనిక చర్యలు వంటివి కేవలం శత్రుత్వంతో జరిగిన దురదృష్టకర సంఘటనలుగా మాత్రమే పరిగణించబడేవి. ఇరాన్ తన అద్భుతమైన యుద్ధ సామర్థంతో అరబ్ దేశాలపై దాడి చేస్తూ హోర్ముజ్ జలసంధి ద్వారా చమురు, గ్యాస్ రవాణాను అడ్డుకుంటోంది. ఇరాన్ అణుసామర్థ్యాన్ని అడ్డుకునే నెపంతో అమెరికాఇజ్రాయెల్ దేశాలు ఈ యుద్ధాన్ని మొదలు పెట్టినప్పటికీ ఇప్పుడు అది కేవలం చమురు రవాణా మార్గాలను తెరచి ఉంచడానికి జరిగే పోరాటంగా మారిపోయింది. ఈ యుద్ధం నుండి బయటపడడానికి అమెరికా ప్రయత్నిస్తున్నా ఇజ్రాయెల్‌ను ఒప్పించలేకపోతోంది. శాంతి ప్రయత్నాల పేరుతో అమెరికా 15 డిమాండ్లను ఇరాన్ ముందుకు తెచ్చింది. ఒప్పందం కుదురుతుందని అందరూ భావించారు. కానీ అది ఇరాన్‌కు లొంగిపోయే డాక్యుమెంట్‌గా చిత్రీకరించబడ్డది. అరబ్ దేశాలను ఇరాన్ తీవ్రంగా దెబ్బతీయడమే కాక, హోర్ముజ్ జలసంధిని పూర్తిగా మూసివేయకుండా ఏ నౌకలు ఈ మార్గం ద్వారా వెళ్లాలో, ఏ నౌకలు వెళ్లకూడదో నిర్ణయిస్తూ టోల్‌బూత్ విధానాన్ని అమలు చేస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్ వారి మిత్ర దేశాల నౌకలను అడ్డుకుంటోంది. చైనా, భారత్ వంటి దేశాల నౌకలకే అనుమతిస్తోంది. దీనివల్ల తూర్పు దేశాలకు ముఖ్యంగా ఆసియా దేశాలకు ముడి చమురు, సహజవాయువు (ఎల్ఎన్‌జి) సరఫరా సాగడం లేదు. ఈ పరిస్థితి 1970నాటి ఇంధన సంక్షోభాన్ని గుర్తు చేస్తోంది. హోర్ముజ్ జలసంధిపై తమకే సార్వభౌమత్వాన్ని కల్పించాలని ఇరాన్ డిమాండ్ చేసింది. ఈ డిమాండ్‌తోపాటు ఐదు ప్రతీకార డిమాండ్లను ఇరాన్ ప్రతిపాదించిందంటే ఇక ఒప్పందం అన్న మాటకు అవకాశమే లేదని అర్థం చేసుకోవాలి. యుద్ధం ఎటు వెళ్తోందో తెలియని స్థితిలో అమెరికా ఉంది. తన మిత్రదేశం ఇజ్రాయెల్‌కు ఒకవైపు మద్దతు ఇస్తూనే, మరోవైపు యుద్ధం వల్ల కలుగుతున్న నష్టాన్ని తగ్గించుకోవడానికి అమెరికా ప్రయత్నిస్తోంది. ఈ యుద్ధం మొదట్లో ఇరాన్ అణుబాంబు టార్గెట్‌లను అణచివేయడం, ఇరాన్ పాలనలో మార్పు తీసుకురావడం, తదితర లక్షాలతో ప్రారంభమైంది. కానీ ఇప్పుడు ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి దిగ్బంధాన్ని తొలగించడమే ప్రధాన లక్షంగా మారింది. యుద్ధానికి ముందు ఈ మార్గం నిరంతరం తెరిచే ఉండేది. ఇదెంత హాస్యాస్పదమో అన్న విమర్శలు అందరి నోటా వినిపిస్తున్నాయి. కానీ ట్రంప్ కుటుంబ సభ్యుల సంప్రదింపుల బృందానికి, స్నేహితులకు కేబినెట్ సహచరులకు మాత్రం ఇదేమీ అనిపించడం లేదు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ అమెరికా వైమానిక దాడులు జరగడానికి 48 గంటల ముందే ఇరాన్ తన అణు కార్యకలాపాలపై చర్చకు సిద్ధమని, 60 శాతం వరకు సుసంపన్నం చేసిన 440 కిలోల యురేనియంను వదులుకోడానికి సిద్ధంగా ఉన్నామని ఇరాన్ సంకేతాలిచ్చినా ఇజ్రాయెల్ అమెరికా పట్టించుకోకుండా దుస్సాహసంతో దాడులు ప్రారంభించారని అమెరికా దౌత్యవేత్తలు కొందరు ఆరోపణాస్త్రాలు సంధిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ యుద్ధం ఇరాన్, రష్యా దేశాలకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించే వాణిజ్యంగా సాగుతోంది. చమురు విక్రయాలపై ఆంక్షలు సడలించడంతో రోజుకు 140 మిలియన్ డాలర్లను సంపాదించగలుగుతున్నామని ఇరాన్ చెబుతోంది. రష్యాకు కూడా ఇదే విధమైన ప్రయోజనం చేకూరుతోంది. రష్యా తన చమురును ఎవరికైనా విక్రయించుకునేలా వెసులుబాటు లభించడంతో రష్యా అధ్యక్షుడు పుతిన్ లాభాల పంటను పండించుకుంటున్నారు. దీంతో ఉక్రెయిన్‌తో మరింత పోరు సాగించడానికి ఆర్థిక ఊతం మరింత లభించినట్టయింది. ఇరాన్ భూభాగంలో కానీ, ఇరాన్ అధీనంలో ఉండే ఖర్గ్ ద్వీపంలో కానీ అమెరికా దురాక్రమణకు పాల్పడితే ప్రపంచ దేశాలు మరింత సంక్షోభానికి గురవుతాయి. హోతీ వర్గాలకు స్థావరంగా తయారైన ఎర్రసముద్రం మార్గాన్ని కూడా అష్టదిగ్బంధనం చేస్తామని అమెరికా ఇజ్రాయెల్ దేశాలను ఇరాన్ హెచ్చరిస్తోంది. ఈ పరిస్థితుల్లో సుదీర్ఘమైన 'ఎండ్‌గేమ్' ప్రణాళికను ట్రంప్ రూపొందించడం కంటే శాశ్వత యుద్ధ స్థితి అనే ఊబిలోనుంచి బయటపడడానికి దౌత్యమార్గాల ద్వారా ప్రయత్నాలు సాగించడం శ్రేయస్కరం. ఇదే విధంగా ఇరాన్ కూడా స్థిరమైన నిరంకుశ రాజకీయాలు, యుద్ధ వ్యూహాలతో తమ ప్రతిఘటన సామర్థం నిరూపించుకోవడం కంటే అణుబాంబుల తయారీ అనేది తెలివి తక్కువ నిర్ణయమని, తాము ఆ దిశంగా వెళ్లడం లేదని ప్రపంచానికి చాటిచెప్పేలా స్పష్టమైన హామీ ఇవ్వడం ప్రపంచ క్షేమానికి దారి చూపుతుంది.

# లష్కరే తయ్యిబా ఉగ్రవాది షబ్బీర్ అహ్మద్ లోన్ అరెస్ట్



న్యూఢిల్లీ, మార్చి 30 : భారత్‌లో దాడులకు కుట్ర పన్నినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న లష్కరే తయ్యిబా ఆపరేటివ్ షబ్బీర్ అహ్మద్ లోన్‌ను అరెస్టు చేసినట్లు సోమవారం అధికారులు వెల్లడించారు. ఢిల్లీ సమీపంలో అతడిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. షబ్బీర్‌ది జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్ జిల్లా. బంగ్లాదేశ్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడు. పాకిస్థాన్ ఐఎస్ఐ ఆదేశాల మేరకు లష్కరే తరఫున భారత వ్యతిరేక కార్యకలాపాలు నడుపుతున్నాడు. అందుకోసం భారత్‌లో చట్టవిరుద్ధంగా నివసిస్తోన్న బంగ్లా జాతీయులను నియమించుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పాక్ పేరు బయటకు రాకుండా ఉండేందుకే ఈ ఎత్తుగడ వేసినట్లు అధికారులు వెల్లడించారు. ఆ క్రమంలో ఢిల్లీ పోలీసు విభాగానికి చెందిన స్పెషల్ సెల్ అధికారులు 2007లో లోన్‌ను అరెస్టు చేశారు. అప్పుడు అతడి నుంచి భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. 26/11 మాస్టర్‌మైండ్ హాఫీజ్ సయీద్‌తో సంబంధాలున్నాయని గుర్తించారు. 2018 వరకు తిహాడ్ జైల్లో ఉన్న అతడికి బెయిల్ లభించడంతో బయటకు వచ్చాడు. తర్వాత మళ్లీ బంగ్లాకు వెళ్లిపోయాడు. మళ్లీ తన లష్కరే నెట్‌వర్క్‌ను పునర్నిర్మించాడు. అతడి కార్యకలాపాలపై నిఘా ఉంచిన అధికారులు తాజాగా అరెస్టు చేశారు.

# కన్న వారికి చట్ట కవచం



సమాజంతోపాటు కుటుంబ వ్యవస్థ మారుతుంది. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. కుటుంబ పెద్ద నిర్ణయాలకు అందరూ కట్టుబడి ఉండేవారు. కానీ ఇప్పుడు చిన్న కుటుంబాలు చిక్కులు తెచ్చుకుంటున్నాయి. ఉద్యోగాలు, ఉపాధి అంటు రెక్కలు వచ్చిన పక్షుల్లా ఎగిరిపోతున్నారు. దీంతో తల్లిదండ్రులు ఒంటరి అవుతున్నారు. కొందరు కొడుకులు అయితే తల్లిదండ్రులును పట్టించుకోవడమే మానేస్తున్నారు. వారి ఆస్తులనే ప్రేమిస్తున్నారు. ఆస్తులు వచ్చాకా వదిలేస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ కోసం దేశంలోనే తొలిసారిగా తెలంగాణ ఉద్యోగుల జవాబుదారీతనం, తల్లిదండ్రుల పోషణ పర్యవేక్షణ బిల్లు, 2026'ను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఉద్యోగులు తమ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే, వారి జీతంలో నేరుగా కోత విధించి, ఆ మొత్తాన్ని వృద్ధుల ఖాతాల్లో జమ చేసే విప్లవాత్మక నిబంధనలు ఈ బిల్లులో ఉన్నాయి.

**ఎవరికి వర్తిస్తుంది?**

ఈ బిల్లు కేవలం ప్రభుత్వ ఉద్యోగులకే పరిమితం కాదు. రాష్ట్రంలోని దాదాపు అన్ని రకాల ఉద్యోగ వర్గాలకు ఇది వర్తిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ ఖజానా నుంచి జీతాలు పొందే అధికారులు, సిబ్బందికి వర్తిస్తుంది. రాష్ట్ర పరిధిలో పనిచేసే ప్రైవేటు కంపెనీలు, సంస్థల్లోని ఉద్యోగులు కూడా బిల్లు పరిధిలోకి వస్తారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, కార్పొరేటర్లు, వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు వంటి ప్రజా ప్రతినిధులకు కూడా ఇది తప్పనిసరి.

**జీతం నుంచి కోత..**

తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్నట్లు అధికారికంగా రుజువైతే, ఉద్యోగి జీతం నుంచి నేరుగా మొత్తాన్ని మినహాయించి, వృద్ధుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. నెలవారీ జీతంలో 15 శాతం లేదా గరిష్టంగా రూ.10 వేలు ఏది ఎక్కువైతే అది కోత పెడతారు. ఆ మొత్తాన్ని నేరుగా తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే, మొత్తాన్ని సమానంగా పంచుకుని వారి జీతాల నుంచి కోత విధిస్తారు.


**దరఖాస్తు చేసుకున్న 60 రోజుల్లో పరిష్కారం..**

వృద్ధ తల్లిదండ్రులు ఈ ప్రక్రియను సులభంగా ప్రారంభించవచ్చు. తమను పిల్లలు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేస్తూ, సంబంధిత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలి. కలెక్టర్ లేదా ఆయన నియమించిన ప్రత్యేక అధికారి ఉద్యోగిని విచారణకు పిలిచి, ఇరువైపులా వాదనలు వింటారు. దరఖాస్తు స్వీకరించిన 60 రోజుల్లోపు తుది నిర్ణయం ప్రకటించి, ఆదేశాలు జారీ చేయాలి. నిర్లక్ష్యం రుజువైతే, ఉద్యోగి శాఖాపరమైన అధికారికి ఆదేశాలు జారీ చేసి, తర్వాతి జీతం నుంచే కోత ప్రారంభిస్తారు. నేటి ఆధునిక కాలంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కనుమరుగవుతోంది. భార్యాభర్త, పిల్లలతో కూడిన చిన్న కుటుంబాలు పెరుగుతున్నాయి. ఉపాధి నిమిత్తం యువత గ్రామాల నుంచి నగరాలకు వలస వెళ్లడంతో, వృద్ధ తల్లిదండ్రులు ఒంటరితనానికి, నిర్లక్ష్యానికి గురవుతున్నారు. ప్రస్తుతం ఉన్న చట్టాల ప్రకారం తల్లిదండ్రులు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. ఈ బిల్లు ద్వారా పరిపాలనా స్థాయిలోనే వేగవంతమైన పరిష్కారం లభిస్తుంది.

# ఇరాన్‌లో అంతర్గత యుద్ధం

## అధ్యక్షుడు, ఐఆర్‌జిసి అధిపతి మధ్య విభేదాలు.. తిరుగుబాటు సంకేతాలా?

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ లక్ష్యం ఇంకా నెరవేరలేదు. నాలుగు వారాల్లో యుద్ధం ముగుస్తుందని ప్రకటించిన ట్రంప్‌కు ఇరాన్ పోరాటం మింగుడు పడడం లేదు. 30 రోజులుగా ఇరాన్ చేస్తున్న పోరాటం చాలామందిని ఆశ్చర్యపరుస్తోంది. ఏకకాలంలో ఇజ్రాయెల్, అమెరికాతో పోరాటం.. గల్ఫ్ దేశాలపై దాడులు చేస్తూ ఇప్పటికీ తన పవర్‌ను ప్రదర్శిస్తోంది. తమ సుప్రీం లీడర్‌ను కోల్పోయినా.. టాప్ నాయకత్వం తుడిచిపెట్టుకుపోయినా.. ఎఖీఉఅ మాత్రం లొంగలేదు. చిన్న డ్రోన్లతోనే పెద్ద లక్ష్యాలను ఛేధిస్తోంది. మిసైళ్లతో ఇజ్రాయెల్‌పై దాడులు చేస్తోంది. అమెరికా ఎయిర్‌ఫోర్స్‌లోనే ఫ్లాగ్‌షిప్ ఫైటర్‌జెట్‌గా పేరున్న ఈ-35ను ఫుల్లుగా డ్యామేజ్ చేసింది. అంతేకాదు.. 15కు పైగా అమెరికా యుద్ధ విమానాలు ఈ వార్‌లో కూలిపోయాయి. అయితే ఇరాన్ కూడా చాలా కోల్పోయింది. ఆ దేశంలోని అణు స్థావరాలే టార్గెట్‌గా అమెరికా విరుచుకుపడుతోంది. ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టి.. ఆ అణ్వాయుధాలను వశపర్చుకోవాలని చూస్తోంది అమెరికా. ఈ తరుణంలో యుద్ధాన్ని ఎలా ముగించాలనే విషయంలో ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్, ఐఆర్‌జిసి అధిపతి అహ్మద్ వాహిది మధ్య విభేదాలు తలెత్తినట్లు వెలువడ్డాయి. పెజెష్కియాన్‌ను మితవాదిగా పరిగణిస్తుండగా, ఐఆర్‌జిసి అధిపతి కఠినవాద భావజాలాన్ని కలిగి ఉన్నాడు. అతన్ని అమెరికా, ఇజ్రాయెల్‌లను బద్ధ శత్రువులుగా భావిస్తున్నాయి. కొనసాగుతున్న యుద్ధాన్ని, దాని ప్రభావాన్ని, ముఖ్యంగా అది పౌర జనాభా, దేశ ఆర్థిక వ్యవస్థపై చూపే ప్రభావాన్ని ఎలా ఎదుర్కోవాలనే దానిపై ఈ విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. ఇరాన్ ఇంటర్నేషనల్ కథనం ప్రకారం, అధ్యక్షుడు పెజెష్కియన్ ఐఆర్‌జిసి వ్యూహాన్ని ప్రశ్నించారు. ఉద్రిక్తతలు నిరంతరం పెరగడం, పొరుగు దేశాలపై దాడులు జరగడం దేశ ఆర్థిక పరిస్థితిని మరింత దిగజారుస్తున్నాయని ఆయన అన్నారు. యుద్ధం త్వరగా ఆగకపోతే, రాబోయే మూడు వారాల నుంచి ఒక నెలలోపు ఇరాన్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలవచ్చని ఆయన హెచ్చరించినట్లు సమాచారం. మార్చి 7న, పెజెష్కియన్ ఒక వీడియో సందేశంలో పొరుగు దేశాలపై జరిగిన దాడులకు క్షమాపణలు చెప్పి, అటువంటి దాడులను ఆపాలని సైన్యాన్ని ఆదేశించారు. కానీ ఆయన ప్రకటన తర్వాత కూడా దాడులు కొనసాగాయి.



**ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియన్ డిమాండ్లు**

పరిస్థితిని మెరుగ్గా నిర్వహించడానికి ప్రభుత్వానికి పూర్తి పరిపాలనా అధికారాన్ని ఇవ్వాలని అధ్యక్షుడు డిమాండ్ చేశారు. కానీ అహ్మద్ వాహిది ఈ డిమాండ్‌ను ఖచ్చితంగా తిరస్కరించారు. దీనికి ప్రతిస్పందనగా, యుద్ధం ప్రారంభం కావడానికి ముందు అవసరమైన సంస్కరణలను అమలు చేయనందున ప్రస్తుత పరిస్థితికి ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని ఐఆర్‌జిసి అధిపతి పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఇరాన్ పాలకవర్గంలో చీలికలు మొదలవుతున్నాయని ఇజ్రాయెల్ మీడియా కూడా పేర్కొంది. ఈ పరిస్థితి తీవ్రమవుతోందని, ఇది భవిష్యత్తులో పెద్ద మార్పులకు దారితీయవచ్చని కొన్ని కథనాలు సూచిస్తున్నాయి. యుద్ధం దేశ ఆర్థిక పరిస్థితిని క్రమంగా మరింత దిగజార్చింది. అనేక నగరాల్లో ఏటీఎంలు ఖాళీగా ఉన్నాయి. మరికొన్ని పనిచేయడం లేదు. ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు తరచుగా నిలిచిపోవడంతో, ప్రజలు డబ్బు విత్‌డ్రా చేసుకోవడం కష్టంగా మారింది. గత మూడు నెలలుగా చాలా మందికి జీతాలు, అలవెన్సులు సకాలంలో అందలేదని ప్రభుత్వ ఉద్యోగులు అంటున్నారని పేర్కొన్నారు.

**ఇరాన్‌లో పెరుగుతున్న ద్రవ్యోల్బణం**

ఇరాన్ యుద్ధం ప్రారంభం కాకముందే, ఫిబ్రవరిలో నిత్యావసర వస్తువుల ద్రవ్యోల్బణం 105% నుంచి 115% మధ్యకు గణనీయంగా పెరిగింది. ఇప్పుడు, యుద్ధం పరిస్థితిని మరింత దిగజార్చింది. మొత్తంగా, ఇరాన్ ఒక బాహ్య యుద్ధాన్ని ఎదుర్కొంటుండగా, ప్రభుత్వం, సైన్యం మధ్య అంతర్గత విభేదాలు పెరుగుతూ, పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తున్నాయి.

# కాలనుగుణంగా మారని కమ్యూనిస్టులు

భారత రాజకీయ చరిత్రలో ఒకప్పుడు శక్తివంతమైన శక్తిగా, పేద ప్రజల గొంతుకగా నిలిచిన కమ్యూనిస్టు పార్టీలు ఇప్పుడు నామమాత్రంగా మిగిలాయి. ప్రజల తరఫు, కార్మికుల తరఫున ఎన్నో పోరాటాలుచేసి, హక్కుతు సాధించిన కమ్యూనిస్టులను ఇప్పుడు పట్టించుకునేవారు తగ్గిపోతున్నారు. ఉద్యమాల వరకు మాత్రమే వాటిని ఆదరిస్తున్నారు. ప్రజా ప్రదినిధులుగా చట్ట సభలకు మాత్రం పంపడం లేదు. ఇందుకు కారణం వారు అనుసరిస్తున్న బూర్జువా విధానాలే. తాజాగా సీపీఎం (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా - మార్క్సిస్ట్) నేత ప్రకాశ్ కారత్ విజయవాడలో చేసినవ్యాఖ్యలు ఈ పార్టీల పరిస్థితికి అద్దం పడుతున్నాయి. ప్రధాని మోదీ విదేశాంగ విధానంపై, ముఖ్యంగా పశ్చిమాసియా యుద్ధంపై భారత వైఖరిపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. కానీ ఈ విమర్శలు వాస్తవ భౌగోళిక రాజకీయాలకు దూరంగా, ఆదర్శవాదపు కోణంలోనే ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**కారత్ చేసిన విమర్శలు ఇవీ..**

ప్రధాని మోదీ అమెరికాకు సాగిలపడ్డారని కారత్ ఆరోపించారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులను భారత్ ఖండించకపోవడాన్ని ఆక్షేపించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యను ఖండించకపోవడంపై విమర్శలు చేశారు. పశ్చిమాసియా యుద్ధంపై భారత వైఖరిని 'దారుణం'గా ఉందని అభివర్ణించారు. ఈ వ్యాఖ్యలు వినడానికి భావోద్వేగపూరితంగా అనిపించినా, వాస్తవ భౌగోళిక రాజకీయాల దృష్ట్యా ఇవి అప్రాయోగికం. భారత్ ప్రస్తుతం బహుళ ధ్రువాల విదేశాంగ విధానాన్ని అనుసరిస్తోంది. ఇరాన్‌తో మంచి సంబంధాలు ఉన్నప్పటికీ, అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యం, ఇజ్రాయెల్‌తో రక్షణ సహకారం దేశ జాతీయ ప్రయోజనాలకు కీలకం.



**వాస్తవ పరిస్థితి ఏమిటి?**

రష్యాతో భారత్ స్నేహంపై ఇప్పటికే అమెరికా అసంతృప్తిగా ఉంది. టారిఫ్‌లు, ఆర్థిక ఒత్తిళ్లు విధిస్తోంది. ఇరాన్ దాడులను ఖండిస్తే అమెరికా మరింత ఆగ్రహించి, పాకిస్తాన్‌ను చేరదీసే ప్రమాదం ఉంది. ఇక ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇజ్రాయెల్ భారత్‌కు ఆయుధ సాయం అందించింది. ఇరు దేశాల మధ్య రక్షణ, వ్యవసాయం, సాంకేతిక రంగాల్లో గాఢమైన సహకారం ఉంది. ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తే ఈ సత్సంబంధాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇరాన్‌తో భారత్‌కు చమురు సరఫరా, చాబహార్ ఓడరేవు వంటి వ్యూహాత్మక అవసరాలు ఉన్నాయి. కానీ కశ్మీర్ అంశంలో ఇరాన్ పాకిస్తాన్‌కు మొగ్గుచూపడం గమనార్హం. కశ్మీరీలు ఇరాన్ ప్రజలకు విరాళాలు పంపించగా, ఇరాన్ కశ్మీర్‌ను, భారత్‌ను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని ట్వీట్ చేసింది. దీనికి పాకిస్తాన్ అభ్యంతరం చెప్పగానే ఆ ట్వీట్‌ను తొలగించింది. ఇది ఇరాన్ ప్రాధాన్యతలను స్పష్టం చేస్తుంది.

**ఒకప్పుడు బలమైన కమ్యూనిస్టులు..**

దేశ రాజకీయాల్లో కమ్యూనిస్టు పార్టీలు ఒకప్పుడు బలంగా ఉండేవి. ఈశాన్య రాష్ట్రాలు, కేరళలో అధికారంలో ఉండేవి. కానీ కాలానుగుణంగా మారకపోవడం, పాత విధానాలనే అవలంబిస్తుండడంతో కమ్యూనిస్టులకు ఆదరణ తగ్గుతోంది. 2004లో సీపీఎంకు 40కిపైగా ఎంపీలు ఉన్నారు. నాడు యూపీఏ ప్రభుత్వం సీపీఎం మద్దతుతోనే ఏర్పడింది. కానీ 2014 నాటికి 9 సీట్లకు పడిపోయింది. 2019లో కేవలం 3 సీట్లు గెలిచింది. 2024లో 4 స్థానాల్లో విజయం సాధించింది.


**కమ్యూనిస్టులు మారకపోవడానికి కారణాలు..**

కమ్యూనిస్టు పార్టీలు ఇప్పటికీ 20వ శతాబ్దపు ఆదర్శాలతోనే బతికున్నాయి. మారుతున్న భౌగోళిక రాజకీయాలను, వ్యూహాత్మక అవసరాలను అర్థం చేసుకోలేకపోతున్నాయి. ప్రపంచీకరణ, సాంకేతిక విప్లవం, భారత ఆర్థిక వ్యవస్థ మార్పులకు అనుగుణంగా తమ సిద్ధాంతాలను మార్చుకోలేదు. దేశ అభివృద్ధిలో నిర్మాణాత్మక పాత్ర పోషించే సామర్థ్యం కమ్యూనిస్టులకు ఉంది. కానీ వారు ఎప్పుడూ ప్రతిపక్ష పాత్రకే పరిమితమయ్యారు. విమర్శలు చేయడం తప్ప, పరిష్కారాలు సూచించడంలో విఫలమయ్యారు. 'నేలవిడచి సాము చేయడం' వల్ల ప్రజాదరణ కోల్పోయారు. సీపీఎం, సీపీఐల మధ్య మాత్రమే కాకుండా, పార్టీల లోపల కూడా తీవ్ర విభేదాలు ఉన్నాయి. ఒకప్పుడు కార్మికులు, రైతాంగం మధ్య బలమైన పునాది ఉన్న కమ్యూనిస్టు పార్టీలు, ఇప్పుడు ఆ వర్గాల నుంచి కూడా దూరమయ్యాయి. ట్రేడ్ యూనియన్ ఉద్యమాలు, రైతు పోరాటాల్లో పార్టీల పాత్ర క్షీణించింది. భారత్ కమ్యూనిస్టు విధానాలను అనుసరిస్తే చాలా దేశాలకు దూరమయ్యే ప్రమాదం ఉంది.

# పెమ్మసానికి ప్రమోషన్.. కింజరాపుకు శాఖ మార్పు?

ప్రధాని నరేంద్ర మోడీ తన కేబినెట్ ను పునర్వ్యవస్థీకరించాలని భావిస్తున్నారా? మంత్రుల శాఖల్లో భారీ ఎత్తున మార్పులతో పాటు.. కొందరికి ఉద్వాసన, మరొ కొందరికి చోటు కల్పించనున్నారా? అంటే ఢిల్లీ పొలిటికల్ సర్కిల్స్ లో ఔననే వినిపిస్తోంది. ప్రధాని నరేంద్రమోడీ క్యాబినెట్ విస్తరణ, పునర్వ్యవస్థీకరణ కసరత్తు ఆరంచించినట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా విశ్వసనీయంగా తెలుస్తోంది. కాగా మోడీ తన కేబినెట్ విస్తరణలో శాఖల మార్పు ఉండే మంత్రులలో తెలుగు రాష్ట్రాలకు చెందిన మంత్రుల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి చెందిన కేంద్ర మంత్రులకు మరింత ప్రాధాన్యత ఉన్న శాఖలను అప్పగించాలని మోడీ భావిస్తున్నట్లు చెబుతున్నారు. కాగా వచ్చే నెలలో జరగనున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం మోడీ తన మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టనున్నట్లు చెబుతున్నారు. మోడీ తన మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఏపీకి చెందిన మంత్రులు పెమ్మసాని, కింజారపు రామ్మోహన్ నాయుడుల శాఖలను మార్చే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది. అలాగే తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శాఖను సైతం మారుస్తారని చెబుతున్నారు. ప్రస్తుతం కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రిగా ఉన్న పెమ్మసాని చంద్రశేఖర్ కు ప్రమోషన్ ఖాయమంటున్నారు. ఆయనకు స్వతంతర హోదా కల్పించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇక పౌరవిమానయాన శాఖ మంత్రిగా ఉన్న రామ్మోహన్ నాయుడికి శాఖ మార్చి అంతకంటే ప్రాధాన్యత ఉన్న గ్రామీణాభివృద్ధి శాఖను కేటాయించే యోచనలో ప్రధాని మోడీ ఉన్నట్లు చెబుతున్నారు. ఇక ఏపీ నుంచి అదనంగా మరో ఇద్దరికి కేబినెట్ లో చోటు దక్కే అవకాశం ఉందని అంటున్నారు. కొత్తగా కేబినెట్ లో చోటు దక్కించుకునే వారిలో రాజమహేంద్రవరం ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి, అలాగే లోక్ సభ మాజీ స్పీకర్ జీఎంసీ బాలయోగి తనయుడు, అమలాపురం ఎంపీ హరీష్ పేర్లు గట్టిగా వినిపిస్తున్నాయి. ఇక ఇప్పటికే . బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకోవడం దాదాపు ఖరారైందని చెబుతున్నారు. ఆయన ఇటీవలే రాజ్యసభకు ఎంపికైన సంగతి తెలిసిందే. అదలా ఉంచితే కేంద్ర కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొందరు సిట్టింగ్ మంత్రులకు ఉద్వాసన తప్పదని కూడా తెలుస్తోంది. అలా ఉద్వాసన పలికిన మంత్రులకు పార్టీ పదవులు అప్పగించాలని మోడీ భావిస్తున్నట్లు చెబుతున్నారు.

**కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై మోడీ కసరత్తు**





## యాదగిరిగుట్ట నారసింహుని హుండీ ఆదాయం రూ.1.52 కోట్లు




యాదగిరిగుట్ట, పోలీస్ నిఘా: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి హుండీలను మంగళవారం ఆలయ సిబ్బంది లెక్కించారు. ఎస్పీఎఫ్ హోంగార్డుల భద్రత నడుమ స్వామి వారి హుండీలను కొండకింద సత్యనారాయణ స్వామి మండపంలోకి తరలించి ఈవో భవాని శంకర్ ఆలయ చైర్మన్ నరసింహమూర్తి పర్యవేక్షణలో కౌంటింగ్ చేపట్టారు. భక్తుల చేత 20 రోజుల హుండీ ఆదాయం రూ.1,52,01,420 రూపాయలు వచ్చాయి. స్వామివారికి మిశ్రమ బంగారం 54 గ్రాములు, మిశ్రమ వెండి 2 కిలోల 700 గ్రాములు,విదేశీ కరెన్సీ అమెరికా248 డాలర్లు, ఆస్ట్రేలియా 55 డాలర్లు, ఇంగ్లాండ్ 15 పౌండ్స్, యూఏఈ 95 దిరమ్స్, కెనడా 10 డాలర్స్, నేపాల్ 10, న్యూజిలాండ్ 10 డాలర్స్, సింగపూర్ 27 థాయిలాండ్ 220 మలేషియా 1, టాంజానియా 20,000 సౌదీ అరేబియన్ 50 న్యూజిలాండ్ 20 యూరో 10 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## మన శరీరంలో కళ్ళు అత్యంత ముఖ్యమైనవి

### సురక్షితంగా డ్రైవ్ చేయండి - సురక్షితంగా ఇంటికి చేరండి: ఇన్‌స్పెక్టర్ కరుణాకర్



వరంగల్, మార్చి 30 (పోలీస్ నిఘా) : ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు మొదలైన వాహనాలను నడిపే వారితో పాటు, వాటిలో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సురక్షితంగా ప్రయాణం చేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, సురక్షిత ప్రయాణాలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో మట్వాడా పోలీస్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమం కింద ఐ చెకప్ కార్యక్రమం నిర్వహించబడింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో "Eye Checkup – On Life On" వంటి నినాదాలతో ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రమాదాల సమయంలో తలకు గాయాలు కాకుండా హెల్మెట్ ఎలా రక్షిస్తుందో వివరించడంతో పాటు, కళ్ల ప్రాధాన్యతపై కూడా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ప్రయాణం చేయాలని, మన కోసం మన కుటుంబ సభ్యులు ఎదురుచూస్తుంటారని, మన ప్రాణాలు మన కుటుంబానికి ఎంతో ముఖ్యమని గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం వరంగల్ ప్రభుత్వ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ గారి పర్యవేక్షణలో, ఆర్.ఎం.ఓ గారి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది.

## సంగారెడ్డి సబ్- డివిజనల్ పోలీసు కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్




సంగారెడ్డి, మార్చి 30 (పోలీస్ నిఘా) : సోమవారం సంగారెడ్డి జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ పక్కన నూతన సంగారెడ్డి ఉపవిభాగ పోలీసు కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా సంగారెడ్డి ఉపవిభాగ పోలీసు నూతన కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయం సిబ్బంది కార్యకలాపాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉండటంతో పాటు ప్రజల సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని, ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ అవుతాయని అన్నారు. పోలీసు శాఖలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, డీసీఆర్బీ డీఎస్పీ సురేందర్ రెడ్డి, ఎఆర్ డీఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ రమేష్, రాము నాయుడు, రామకృష్ణ రెడ్డి, కిరణ్ కుమార్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, అనిల్, సబ్– డివిజినల్ పోలీసు అధికారులు, డీఎస్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనల అతిక్రమిస్తే చర్యలు

**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేయాలి**

**బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే జరిమానాలు కార్పొరేటర్ సురేష్ జోషి**





వరంగల్, మార్చి 30 (పోలీస్ నిఘా) : ప్రతిరోజు ఉదయం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్వచ్ఛ భారత్ హై హమారా అంటూ ఉదయాన్నే ప్రతి వాడలో నిద్ర లేపుతున్న చెత్త తరలించే బండ్లు, సిబ్బంది వస్తున్నప్పటికీ జనాలు ఇండ్ల మధ్యలో ఉండే ప్లాట్లలో ఖాళీ స్థలాల్లో చిత్తవేయడం పట్ల 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషి తరచూ చెబుతూనే ఉన్న మరల అలాగే చేస్తున్న నిర్లక్ష్యపు ఇంటివారికి జరిమానా విధిస్తూ సక్రమంగా విధులు నిర్వహించని ఉద్యోగులను మందలించారు. ఈ సందర్భంగా చెత్త ఆటోలు రోజు వస్తున్నా వాటిల్లో వేయకుండా ఇంటి పక్కన ఉన్న కాలి ప్లాట్లలో వేస్తున్న ముగ్గురు ఇండ్లకు సంబంధించిన నిర్లక్ష్యపు గృహస్తులకు 10,000 జరిమానా విధించారు. అలాగే విధులు సక్రమంగా నిర్వర్తించని ఉద్యోగులపైన చర్యలు తీసుకుంటామని తమకు సమాచారం అందిస్తే తక్షణ సేవలు తమ అందుబాటులో ఉంటాయని అన్నారు. నగరంలోని ప్రతి ఇంటివారు ఉదయాన్నే వస్తున్న చెత్త తరలించు వాహనాల్లో చిత్తవేయాలని తడి చెత్త పొడి చెత్త వేరు చేసి వేయాలని అలాకాకుండా కాళీ ప్లాట్లను వేయడం వల్ల, మలేరియా డయేరియా ఫైలేరియా అంటురోగాలు వ్యాప్తి చెందటమే కాకుండా, చెత్త వేరుచేసి వేయక పోవడం వలన వాటిని పశువులు తింటూ ప్రమాదకర వస్తువుల ద్వారా అనారోగ్యాలకు గురవుతున్నాయని ఇటువంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండాలంటే నగరవాసులందరూ చెత్త ఆటోలో వేరువేరు విభాగాలు చేసి చెత్తను వేయాలని తాను ప్రతిరోజు డివిజన్లోని ప్రతి గల్లీ తిరుగుతున్నానని ఆటోలు రాకపోతే తనకు సిబ్బందికి ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే వెంటనే చెత్తను తరలిస్తామని డివిజన్ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ భీమయ్య జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### ప్రభుత్వమే నేరుగా ఉద్యోగుల ఖాతాలో జీతాలు జమ చేయాలి

### ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్

### ఎమ్మెల్సీ అంజిరెడ్డికి వినతి పత్రం అందజేత



హైదరాబాద్, మార్చి 30 (పోలీస్ నిఘా) : హైదరాబాద్ ఇందిరా పార్క్ మహాధర్నా సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన శాసన మండలి ఎమ్మెల్సీ అంజిరెడ్డి వినతి పత్రం అందజేసిన జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా.. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ... గత 6 నెలల గా ఎన్ హెచ్ ఎం నాలుగో తరగతి ఉద్యోగులకు వేతనాల ప్రభుత్వం చెల్లించట్లేదు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ...ఎన్ హెచ్ ఎం లో పనిచేస్తున్న కొంత మంది ఉద్యోగలును అవుట్సోర్సింగ్ లోకి మార్చారు దాన్ని యధావిధిగా మల్ల కాంట్రాక్ట్ లోకి కొనసాగింపు ఉత్తర్వులు ఇవ్వాలని, 6 నెలల వేతనాలు సెప్టెంబర్ నుంచి ఫిబ్రవరి పెండింగ్ వేతనాలు తక్షణమే చెలించాలని, వేతనాలు అందక పోవడంతో ఇంటి అద్దె, కరెంటు బిల్లు, పిల్లల విద్య ఫీజులు, పాల బిల్లు, ఈ.ఎమ్.ఐ.లు, మరియు నిత్యవసర వస్తువులు కొనలేని దీనస్థితిలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు ఉన్నారని తెలియజేశారు. కావున ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు ప్రభుత్వం చెల్లించాలని, మహిళ ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, గత 6 నెలల నుంచి పి.ఎఫ్. డబ్బులు జమ కావడం లేదని తక్షణమే పి.ఎఫ్ డబ్బులు ఉద్యోగులకు ఖాతాలో జమ చేయాలని , ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ,ప్రభుత్వమే నేరుగా ఉద్యోగుల ఖాతాలో జీతాలు జమ చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగుల బాల సుబ్రమణ్యం, ఔట్సోర్సింగ్ యూనియన్ చైర్మన్ పులి లక్ష్మయ్య, అవుట్సోర్సింగ్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ , ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు ఎన్. శ్రీనివాస్, పరశురాం, గంగాధర్, జయమ్మ, లింగం మరియు రమేష్ మరియు చాలా మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష మరియు లక్ష జరిమానా

**శిక్ష పడేందుకు కృషి చేసిన సిబ్బందిని అభినంధించిన ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు**




మెదక్, మార్చి 30 (పోలీస్ నిఘా) : మెదక్ తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరు సంవత్సరాల బాలికపై గణిత ఉపాధ్యాయుడు లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించినట్లు జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపారు. ఈ ఘటనపై 2023 డిసెంబర్‌లో ఫిర్యాదు అందగా, అప్పటి తూప్రాన్ ఎస్ఐ శివానందం కేసు నమోదు చేశారు. అనంతరం విచారణాధికారిగా వ్యవహరించిన తూప్రాన్ డీఎస్పీ యాదగిరి రెడ్డి పూర్తి సాక్ష్యాధారాలను సేకరించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య సమర్థవంతంగా వాదనలు వినిపించగా, భరోసా లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ శ్వేత బాధిత బాలికకు మానసిక ధైర్యాన్ని మరియు విచారణ సమయంలో బాధితురాలికి, సాక్షులకు పూర్తి సహాయం అందించారు. అలాగే పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు వాదనలు, సాక్షుల పరీక్షలో సహకారం అందించారు. సమర్పించిన సాక్ష్యాలను పరిశీలించిన మెదక్ జిల్లా ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావళి, నిందితుడు కోకిల కోమల్ అనురూప అనలంకర్‌కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధిస్తూ తీర్పు వెలువరీచరాని జిల్లా ఎస్పీ తెలిపారు . జరిమానాగా విధించిన మొత్తాన్ని బాధిత బాలికకు పరిహారంగా అందజేయాలని కోర్టు ఆదేశించినట్లు తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో తూప్రాన్ ఎస్ఐ గంగారాజు, జిల్లా లైజనింగ్ ఆఫీసర్ బి. విఠల్, పీసీలు జి. కృష్ణ,రవీందర్ గౌడ్, సీడీఓ నాగరాజు తదితరులు సమన్వయంతో పనిచేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. మహిళలు, చిన్నారుల భద్రతకు పోలీస్ శాఖ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇలాంటి కేసుల్లో వేగంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ డి. వి. శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.

## భక్తి, ఐక్యత వాతావరణంలో సాగిన శ్రీ రామ శోభాయాత్ర



వేల్పూరు, మార్చి 30 (పోలీస్ నిఘా): వేల్పూరు గ్రామంలో శ్రీరాముని మహిమను ప్రతిబింబిస్తూ ఘనంగా నిర్వహించిన శ్రీ రామ శోభాయాత్ర భక్తి, ఐక్యత వాతావరణంలో విజయవంతంగా సాగింది. మెరక వీధి రామాలయం నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్ర గ్రామ పురవీధుల గుండా విస్తరించి, పెద్ద సంఖ్యలో భక్తులను ఆకట్టుకుంది."ఐక్య హిందూ సమాజం" ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కులమత భేదాలకు అతీతంగా భక్తులు, హిందూ ధర్మ పరిరక్షకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శోభాయాత్రలో జై శ్రీరామ్ నినాదాలతో గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. కమిటీ ఆహ్వానం మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. ముళ్ళపూడి రేణుక గారు, డా. ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ (హరిబాబు) గారితో కలిసి శోభాయాత్రలో పాల్గొని, భక్తులతో కలిసి రామనామ స్మరణలో భాగస్వామ్యులయ్యారు. ఈ సందర్భంగా డా. ముళ్ళపూడి రేణుక గారు మాట్లాడుతూ, ఈ శోభాయాత్ర కేవలం ఒక ఊరేగింపు మాత్రమే కాకుండా, మన ధర్మానికి ప్రతీకగా, ఐక్యతకు నిదర్శనంగా, గ్రామీణ సంస్కృతికి ప్రతిబింబంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మర్యాద పురుషోత్తముడు శ్రీరాముడు చూపిన సత్యం, ధర్మం, నిబద్ధతలను ప్రతి ఒక్కరూ జీవితాల్లో ఆచరించాలనే సంకల్పానికి ఇలాంటి కార్యక్రమాలు ప్రేరణనిస్తాయని అన్నారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తి, ఐక్యతను మరింత బలపరుస్తాయని పేర్కొంటూ, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన స్థానిక హిందూ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలను ఆమె అభినందించారు.

## ప్రజావాణికి 33 ఫిర్యాదులు



రంగారెడ్డి, మార్చి 30 (పోలీస్ నిఘా) : సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (33) ఫిర్యాదులు అందాయి. ప్రజల నుండి వివిధ అంశాలకు సంబంధించిన ఫిర్యాదుల వినతి పత్రాలు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డితో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత శ్రద్ధ కనబరచాలని, వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమము కేవలం సమస్యలు విని దరఖాస్తులు స్వీకరించే విధంగా కాకుండా, పరిష్కారాల వేదికగా నిలిచేలా ప్రతి ఒక్కరు పని చేయాలని, ఫిర్యాదులు స్వీకరించిన వెంటనే పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని సమస్యలు పరిష్కరించే వేదికగా మార్చాలని తెలిపారు. ఫిర్యాదులు సమర్పించడానికి వచ్చిన ప్రజలకు అవసరమైన సూచనలు, సహాయం అందించడంలో అధికారులు సిబ్బంది చొరవ చూపాలని అన్నారు. రెవెన్యూ శాఖ 08, ఇతర శాఖలు 25, మొత్తం 33 దరఖాస్తులు అందాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లపై నిర్బంధాన్ని ఖండించండి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు



మధిర, మార్చి 30 (పోలీస్ నిఘా) : ఆశ వర్కర్ల రాష్ట్ర కమిటీ సిఐటియు పిలుపు మేరకు మధిర పట్టణంలో ఆశ వర్కర్లు భగత్ సింగ్ భగత్ సింగ్ సెంటర్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పని భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించగా ఆశలపై రాష్ట్ర ప్రభుత్వం లాఠీచార్జ్ చేసి అరెస్టులు చేసి ఆశలను ఇబ్బందులకు గురి చేయటం ను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మధిరలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు అయ్యేంతవరకు సిఐటి ఉద్యమంలో ఆశ వర్కర్లు ఆందోళన నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు సృజన బాపట్ల లక్ష్మి రజిని నాగమణి లక్ష్మి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## గంజి నారాయణ సంస్కరణ సభలో పాల్గొని నివాళులర్పించిన డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



మధిర, మార్చి 30 (పోలీస్ నిఘా) : తెలుగుదేశం సీనియర్ నాయకులు కీర్తిశేషులు గంజి నారాయణరావు సంస్కరణ సభ సోమవారం పట్టణంలోని శ్రీరస్తు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేశారు. ఈ సంస్కరణ సభలో మధిర తెలుగుదేశం నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పాల్గొని గంజి నారాయణ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. అనంతరం గంజి నారాయణ ఫోటో మెమరీస్ ని తిలకించి వారితో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తూమాటి నర్సిరెడ్డి, దేవిశెట్టి రంగారావు, ఐతం ప్రసాద్ చుంచు విజయ్, పగిలిపల్లి శ్రీనివాసరావు, గుర్రం గోపాలకృష్ణ, అనుములు బుద్ధిసాగర్, గంగరాజు, రాయల ప్రసాద్, భాజా నరసింహారావు, గుర్రం వీరప్రసాద్, కోట వెంకటకృష్ణ లు పాల్గొని నివాళులర్పించారు.

# మూగ, వికలాంగురాలైన మహిళపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడి అరెస్ట్



అత్తాపూర్, మార్చి 30 (పోలీస్ నిఘా) : హసన్ నగర్ పరిధిలో మూగ మరియు శారీరక వికలాంగురాలైన తన బంధువుపైనే అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని అత్తాపూర్ పోలీసులు 48 గంటల్లోనే అరెస్ట్ చేశారు.

నిందితుడి వివరాలు: మొహమ్మద్ అఖీల్ (35), తండ్రి: మొహమ్మద్ జలీల్. వృత్తి: ప్లాస్టిక్ బాటిళ్ల కంపెనీలో కూలీ. నివాసం: షాయ్ నగర్, బర్కాస్, చంద్రాయణగుట్ట, హైదరాబాద్.

కేసు వివరాలు: నిందితుడు మొహమ్మద్ అఖీల్ ఫిర్యాదుదారునికి వరుసకు సోదరుడు (అనీబీబతిని). ఇతడు మద్యానికి బానిసై, అసభ్య ప్రవర్తనతో తిరుగుతుండేవాడు. ఈ ప్రవర్తన కారణంగానే ఇతని భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లిపోయింది. అఖీల్ తరచుగా హసన్ నగర్‌లోని తన సోదరి ఇంటికి వస్తుండేవాడు. అదే ప్రాంతంలో ఫిర్యాదుదారు తన భర్త, మామ, మైనర్ కుమార్తె మరియు బాధితురాలైన తన ఆడపడుచుతో కలిసి నివసిస్తున్నారు. బాధితురాలు గత 9 ఏళ్లుగా ఫిర్యాదుదారు వద్దే ఉంటున్నారు. ఆమె మూగ మరియు శారీరక వికలాంగురాలు కావడంతో, ఆమె చేసే సైగలను ఫిర్యాదుదారు మాత్రమే అర్థం చేసుకోగలరు.

ఘటన జరిగిన తీరు: ఈ నెల 28వ తేదీ ఉదయం 9 గంటల సమయంలో ఫిర్యాదుదారు తన పొరుగువారితో కలిసి పనిపై బ్యాంకుకు వెళ్లారు. ఇంట్లో బాధితురాలు ఒంటరిగా ఉన్న సమయాన్ని ఆసరాగా చేసుకున్న నిందితుడు మొహమ్మద్ అఖీల్, లోపలికి ప్రవేశించి తలుపులు వేశాడు. బాధితురాలి నోరు నొక్కి, ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డాడు.

ఉదయం 11:10 గంటలకు ఫిర్యాదుదారు తిరిగి వచ్చేసరికి ఇంటి గేటు గడియ తీసి ఉండటం గమనించారు. లోపలికి వెళ్లి చూడగా బాధితురాలు వివస్త్రయై తీవ్ర ఆవేదనలో ఉండటం, నిందితుడు అఖీల్ ప్యాంటు లేకుండా ఉండటం చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆమెను చూడగానే నిందితుడు త్వరత్వరగా ప్యాంటు వేసుకుని, తన తప్పును ఒప్పుకుంటూ క్షమించమని కోరాడు. ఆగ్రహించిన బాధితురాలు అతడిని కొట్టడానికి ప్రయత్నించగా, నిందితుడు అక్కడి నుండి పరారయ్యాడు. బాధితురాలు తన సైగల ద్వారా జరిగిన దారుణాన్ని వివరించారు.

పోలీసుల చర్య: ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, దర్యాప్తు చేపట్టి 48 గంటల వ్యవధిలోనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై బిఎన్ఎస్ సెక్షన్ 64(2)(ఎఫ్)(కె) కింద కేసు నమోదు చేశారు. నిందితుడి దుస్తులను సాక్ష్యంగా స్వాధీనం చేసుకున్నారు.

పర్యవేక్షణ: ఈ అరెస్ట్ రాజేంద్రనగర్ జోన్ డీసీపీ శ్రీ ఎస్. శ్రీనివాస్, , ఏసీపీ శ్రీ టి. శ్రీనివాస్ గారి పర్యవేక్షణలో, అత్తాపూర్ ఎస్‌హెచ్ఓ శ్రీ కె. నాగేశ్వరరావు మరియు వారి బృందం (హెడ్ కానిస్టేబుల్ ఎండి ఇంతియాజ్ అహ్మద్, కానిస్టేబుల్ కె. వీరేష్) విజయవంతంగా పూర్తి చేశారు. నిందితుడిని త్వరితగతిన పట్టుకున్న పోలీస్ బృందాన్ని డీసీపీ గారు అభినందించారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి: కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, మార్చి 30 (పోలీస్ నిఘా) : జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు తక్షణమే పరిశీలించి, నిర్ణీత కాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, పారదర్శకంగా మరియు వేగవంతంగా సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సాంకేతికతను వినియోగిస్తూ, తహసీల్దార్లు, ఎంపీడీవోలు మరియు ఇతర సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా నేరుగా అనుసంధానం చేసి, ఎల్ఈడి స్క్రీన్ ద్వారా దరఖాస్తుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడే విధానాన్ని అమలు చేశారు. ఈ విధానంతో సంబంధిత అధికారులు సమస్యను వెంటనే అర్థం చేసుకుని, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం కలిగిందని కలెక్టర్ తెలిపారు. అలాగే, నిరక్షరాస్యులైన దరఖాస్తుదారులకు సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసి, సీనియర్ సిటిజన్లు మరియు రిటైర్డ్ ఉద్యోగుల సేవలను వినియోగిస్తూ ప్రతి వారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తుదారుల కోసం ఆరోగ్య పరీక్షల హెల్త్ క్యాంప్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 165 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 71, జీడబ్ల్యూఎంసీకి సంబంధించినవి 23, ఇతర శాఖలకు సంబంధించినవి 71 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో, వాటిని సంబంధిత తహసీల్దార్లకు పంపించి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, డీఆర్‌డీఓ రాంరెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, హౌసింగ్ పీడీ శ్రీవాణి, డీఎం హెచ్వో డాక్టర్ సాంబశివరావు, తదితర శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు

# ఏజెన్సీ ఆసుపత్రుల్లో పూర్తి స్థాయిలో టీఐఎఫ్ఎఫ్ఏ స్కాన్ సేవలు



భద్రచలం,, మార్చి 30 (పోలీస్ నిఘా) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రభుత్వ వైద్య రంగం మరో ముఖ్యమైన ముందడుగు వేసింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఏజెన్సీ ఆసుపత్రుల్లో రేడియాలజిస్టులను నియమిస్తూ, అత్యాధునిక TIFFA (Targeted Imaging for Fetal Anomalies) స్కానింగ్ సేవలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ చర్యతో జిల్లా వైద్య సేవలు రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయి. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన మాతృశిశు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో అధికారులు దశలవారీగా చేపట్టిన చర్యలు ఫలితాన్నిస్తున్నాయి. ఇప్పటికే ప్రసూతి వైద్యులను అన్ని ప్రధాన ఆసుపత్రుల్లో నియమించడం ద్వారా డెలివరీలు, సిజేరియన్ శస్త్రచికిత్సలు, ట్యూబెక్టమీలు వంటి సేవలు గణనీయంగా పెరిగాయి. భద్రాచలం, ఇల్లందు, పాల్వంచ, మణుగూరు ఆసుపత్రుల్లో TIFFA స్కాన్ సేవలు అందుబాటులో ఉండగా, అశ్వారావుపేట మరియు చర్ల ప్రాంతాల్లో రేడియాలజిస్ట్‌ల కొరత కొనసాగింది. అయితే జిల్లా కలెక్టర్ అంకిత్ చొరవతో కొత్త రేడియాలజిస్టును నియమించడంతో ఆ లోటును పూర్తిగా అధిగమించారు. గతంలో కలెక్టర్ జితేష్ పాటిల్, డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు చేసిన కృషితో ఇప్పటికే అవసరమైన స్కానింగ్ యంత్రాలు సిద్ధంగా ఉండటం ఈ ప్రక్రియను వేగవంతం చేసింది. దూర ప్రాంతాల్లో రేడియాలజీ నిపుణులను అందుబాటులోకి తీసుకురావడం సవాలుగా ఉన్నప్పటికీ, జిల్లా పరిపాలన సమన్వయంతో ఈ లక్ష్యాన్ని విజయవంతంగా సాధించింది. ప్రస్తుతం జిల్లాలోని ఆరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తి స్థాయిలో రేడియాలజీ సేవలు అందుబాటులోకి రావడం విశేషం. ఇప్పటివరకు TIFFA స్కాన్ సౌకర్యం లేకపోవడం గర్భిణీలకు ఒక లోటుగా ఉండగా, ఇప్పుడు అదే ప్రాంతంలో ఈ సేవలు అందుబాటులో ఉండడంతో గర్భిణీలు సమగ్ర వైద్య సేవలను పొందగలుగుతున్నారు. గర్భంలోని శిశువు అవయవాల అభివృద్ధిని పరిశీలించి పుట్టుకలో వచ్చే లోపాలను ముందుగానే గుర్తించేందుకు ఈ స్కాన్ కీలకంగా ఉపయోగపడుతుంది. దీని ద్వారా తల్లి–శిశువు భద్రత మెరుగుపడటమే కాకుండా, దూర ప్రాంతాలకు ప్రయాణం చేయాల్సిన అవసరం తగ్గి సమయం, ఖర్చు కూడా ఆదా అవుతుంది. పేద మరియు గిరిజన గర్భిణీలకు ఈ సేవలు ఎంతో మేలు చేస్తాయని, ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు తెలిపారు.

# తెలంగాణకు కేంద్ర ఉన్నత విద్యాసంస్థల్లో అన్యాయం

**వరంగల్‌లో కేంద్ర ఉన్నత విద్యాసంస్థల ఆవశ్యకతపై లోక్‌సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



వరంగల్, మార్చి 30 (పోలీస్ నిఘా) : వరంగల్ లోక్‌సభ సభ్యురాలు డా. కడియం కావ్య తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఉన్నత విద్యాసంస్థలు పరిమితంగా ఉండటంపై లోక్‌సభలో ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం పార్లమెంట్ లో ప్రశ్నోత్తర సమయంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య రాష్ట్రంలో ఉన్న కేంద్ర ఉన్నత విద్యాసంస్థల సంఖ్య, వరంగల్‌లో వాటి స్థితి, 2023–25 కాలానికి మౌలిక వసతులు, పరిశోధన గ్రాంట్లు, డిజిటల్ లెర్నింగ్‌కు కేటాయించిన నిధుల వివరాలు కోరారు. అలాగే ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి , నియోజకవర్గ స్థాయిలో విద్యార్థుల నమోదు గణాంకాలు, కేంద్ర పథకాల కింద స్కాలర్‌షిప్ లబ్ధిదారుల వివరాలు, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపుకు కేంద్ర ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమాధానంలో తెలంగాణలో కేవలం 9 కేంద్ర ఉన్నత విద్యాసంస్థలు మాత్రమే ఉన్నాయని, వరంగల్ నియోజకవర్గంలో ఒక్క ఎన్ఐటి మాత్రమే ఉందని వెల్లడించారు. అయితే రాష్ట్రంలో 35 కేంద్ర విద్యాలయాల్లో వరంగల్‌కు ఒకటే కేటాయించడం కూడా కేంద్ర వైఖరిని స్పష్టంగా చూపుతోందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. తెలంగాణలో ఉన్నత విద్యలో నమోదు నిష్పత్తి దేశ సగటు కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, కేంద్రం నుంచి తగిన మౌలిక వసతులు, సంస్థలు అందకపోవడం రాష్ట్ర యువతకు నష్టం కలిగిస్తోందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్‌లో 1.65 లక్షలకుపైగా విద్యార్థులు ఉన్నప్పటికీ, కేంద్ర స్థాయి విద్యాసంస్థల విస్తరణ జరగకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఎన్ఐటి వరంగల్‌కు కేటాయించిన రూ.64.38 కోట్ల నిధులు సరిపోవని, కొత్త కేంద్ర విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డిమాండ్ చేశారు. కేంద్రం ప్రకటిస్తున్న పథకాలు కాగితాలపైనే మిగిలిపోకుండా, తెలంగాణలో భౌతికంగా సంస్థల రూపంలో కనిపించాలన్నారు. వరంగల్ వంటి అర్బన్–రూరల్ ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్రం తక్షణ చర్యలు తీసుకుని, విద్యా రంగంలో సమానత్వాన్ని పాటించాలని ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు.

# ఒక్కరి నిర్లక్ష్యం కుటుంబాన్ని రోడ్డున పడేస్తుంది

**ప్రతి మూడు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదంలో మృతి**

**ప్రమాదాలు విధి కాదు ... మన నిర్లక్ష్య ఫలితమే**

**జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాసరావు**



మెదక్, మార్చి 30 (పోలీస్ నిఘా) : మెదక్ రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జిల్లా మోనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంఎస్ అగర్వాల్ కంపెనీలో "ఎరైవ్ అలివే " కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా మాత్రమే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని సూచించారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు ఎక్కువగా గురవుతున్నారని, హెల్మెట్ ధరించకపోవడం వల్ల మరణాలు అధికంగా నమోదవుతున్నాయని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని స్పష్టం చేశారు. ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని, ఒక్కరి నిర్లక్ష్యం వల్ల కుటుంబం ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. "ప్రమాదం ముందస్తుగా చెప్పి రాదు" అనే విషయాన్ని గుర్తుంచుకుని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. దేశవ్యాప్తంగా ప్రతి మూడు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశంలో రోజుకు సగటున సుమారు 450 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతుండగా, గత సంవత్సరం దేశవ్యాప్తంగా సుమారు 1.6 లక్షల మంది ప్రాణాలు కోల్పోయి, 3 లక్షల మంది గాయపడ్డారని వివరించారు. మెదక్ జిల్లాలో గత సంవత్సరం 287 మంది మృతి చెందగా, 631 మంది గాయపడ్డారని తెలిపారు. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాదని, ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం కన్నీరు ఉందని అన్నారు. జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 60 శాతం ద్విచక్ర వాహనాలకు సంబంధించినవేనని వెల్లడించారు. జిల్లాలో గత సంవత్సరం చేపట్టిన వాహన తనిఖీల ద్వారా సుమారు 69 రోడ్డు ప్రమాద మరణాలను నివారించగలిగామని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను కఠినంగా అమలు చేయడం ద్వారా ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ.. ద్విచక్ర వాహనదారులు రైడర్, పిలియన్ ఇద్దరూ ఐ ఎస్ ఐ ప్రమాణిత హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయరాదని, ఎడమ వైపు నుంచి ఓవర్టేక్ చేయకూడదని తెలిపారు. ఇటీవల శంకరంపేట్ మండలంలో జరిగిన ఒకే బైక్ ప్రమాదంలో నలుగురు మృతి చెందిన ఘటనను ఉదాహరణగా పేర్కొంటూ, ప్రమాదాల ముందు ఎవరూ అతీతులు కారని అన్నారు. చివరగా, ప్రమాదాలు విధి కాదని, మన నిర్లక్ష్య ఫలితమేనని స్పష్టం చేస్తూ? మన కుటుంబాల భద్రత కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని జిల్లా ఎస్పీ కోరారు. కార్యక్రమం ముగింపులో సిబ్బంది, కార్మికులతో రోడ్డు భద్రతపై అవగాహనా ప్రతిజ్ఞ చేయించారు. ఇదే కార్యక్రమంలో తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తొమ్మిది తులాల బంగారాన్ని నిజాయితీగా పోలీసులకు అందించిన నాగరాజును జిల్లా ఎస్పీ అభినందించి శాలువాతో సన్మానించి బహుమతి అందించారు. అదేవిధంగా వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ దొంగను చాకచక్యంగా పోలీసులకు పట్టించిన వ్యక్తిని కూడా జిల్లా ఎస్పీ గారు శాలువాతో సన్మానించి బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, సిఐ లు సందీప్ రెడ్డి కృష్ణమూర్తి రంగకృష్ణ, ఎసై లు సుభాష్ గౌడ్, గంగరాజు, రాజు, ఎంఎస్ అగర్వాల్ అధికారులు, కార్మికులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ గ్యాస్ సిలిండర్ల విక్రయ ముఠా అరెస్ట్





హైదరాబాద్, మార్చి 30 (పోలీస్ నిఘా) : బంజారాహిల్స్‌లో అక్రమంగా గ్యాస్ సిలిండర్లను నిల్వ ఉంచి, అధిక ధరలకు విక్రయిస్తున్న 10 మంది వ్యక్తులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ టాస్క్‌ఫోర్స్ (జూబ్లీహిల్స్ జోన్) బృందం, బంజారాహిల్స్ పోలీసులతో కలిసి జరిపిన సంయుక్త దాడిలో భారీగా గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.

ముఖ్య వివరాలు: అరెస్ట్ అయిన వారు: 10 మంది. స్వాధీనం చేసుకున్న సిలిండర్లు: మొత్తం 414 (వివిధ పరిమాణాలు). సీజ్ చేసిన వాహనాలు: 10 (డీసీఎంలు, బొలెరో, టాటా ఏస్ మరియు ఆటోలు). మొత్తం విలువ: సుమారు రూ. 21,88,000/-.

నిందితుల వివరాలు: మొహమ్మద్ అమీర్ (42): గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు (ప్రధాన నిందితుడు). మొహమ్మద్ యూసుఫ్ (32): గ్యాస్ డెలివరీ బాయ్. మొహమ్మద్ ఇస్మాయిల్ (27): గ్యాస్ డెలివరీ బాయ్. ఎ. రామారావు (42): గ్యాస్ డెలివరీ బాయ్. లోక్ కుమార్ (24): బంజారాహిల్స్ నివాసి. మొహమ్మద్ సక్రుద్దీన్ (42): కూలీ. మొహమ్మద్ ముంతాజ్ అన్సారీ (35): డ్రైవర్. మొహమ్మద్ మినాజ్ అన్సారీ (42): కూలీ. రాజేష్ పాల్ (36): డ్రైవర్. రామ్ రాజ్ సింగ్ (54): నల్ల పోచమ్మ దేవాలయ అధ్యక్షుడు (స్థల యజమాని/అద్దెకు ఇచ్చిన వ్యక్తి).

నేర విధానం : ప్రధాన నిందితుడు మొహమ్మద్ అమీర్, శంషాబాద్ కేంద్రంగా "మెట్రో గ్యాస్ ఏజెన్సీ" నిర్వహిస్తున్నాడు. నిబంధనలకు విరుద్ధంగా, ఇతడు బంజారాహిల్స్ నాగార్జున ఎక్స్ రోడ్ సమీపంలోని ఒక స్మశాన వాటికలో గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేస్తున్నాడు. అక్కడి నుండి తన సిబ్బంది సహాయంతో అవసరమున్న ఖాతాదారులకు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమంగా లాభాలు గడిస్తున్నట్లు విచారణలో తేలింది.

పోలీసుల చర్య: విశ్వసనీయ సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ చ. యదేందర్, ఎస్.ఐ డి. రవిరాజ్ మరియు వారి బృందం, బంజారాహిల్స్ పోలీసులతో కలిసి ఈ దాడి నిర్వహించారు. పట్టుబడిన నిందితులను, స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

# ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారితనంతో సేవలందించాలి: కలెక్టర్



సంగారెడ్డి, మార్చి 30 (పోలీస్ నిఘా) : ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని,ప్రజావాణి దరఖాస్తలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి,పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతితో కలిసి కలెక్టర్ జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి ఆర్జికి ప్రాధాన్యత నిచ్చి సంబంధిత శాఖల అధికారులు నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారం చూపాలన్నారు. ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలన్నారు. ప్రజావాణిలో రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి, పంచాయతి, వ్యవసాయ, మహిళా శిశు సంక్షేమం, బీసీ అభివృద్ధి శాఖలు, నీటి పారుదల, ట్రాన్స్పోర్ట్, అనిమల్ హస్బెండ్రి, మున్సిపాలిటీలు, ఉపాధి తదితర శాఖలకు సంబంధించి 50 ఆర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## స్కూళ్లే 'షాపుల'యితే మా గతేంటి?

### బుక్ స్టాల్ వ్యాపారుల కన్నీటి గాథ




భద్రాచలం, మార్చి 30 (పోలీస్ నిఘా) : ఏజెన్సీ ప్రాంతంగా గుర్తింపు పొందిన భద్రాచలంలో ప్రైవేట్ పాఠశాలలు వారి వద్దే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ విక్రయించడం వల్ల స్థానిక బుక్ స్టాల్ వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని. సంవత్సరాలుగా పుస్తకాల విక్రయాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వ్యాపారులు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులు తమ వద్దే పుస్తకాలు కొనుగోలు చేయాల్సిందిగా ఒత్తిడి తెస్తున్నాయని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల బయట ఉన్న బుక్ స్టాళ్లలో అమ్మకాలు గణనీయంగా తగ్గిపోయాయని తెలిపారు. పాఠశాలలలోనే పుస్తకాల విక్రయం పెరగడంతో అనేక కుటుంబాలు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల పుస్తకాల విక్రయ విధానంపై అధికారులు జోక్యం చేసుకుని, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా, పుస్తకాల ధరలు అధికంగా ఉండడం వల్ల తల్లిదండ్రులు కూడా ఇబ్బందులు పడుతున్నారని, ఒకవైపు వ్యాపారులు, మరోవైపు తల్లిదండ్రులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. జిఎస్టీ లైసెన్సులు, పన్నులు చెల్లిస్తూ వ్యాపారం చేస్తున్నప్పటికీ, గుమస్తాలకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొన్నదని వాపోయారు. వ్యాపారుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు తీసుకుని తమ కుటుంబాలను రక్షించాలని ప్రజావాణి ద్వార బుక్స్ అసోసియేషన్ తహసిల్దార్‌కు వవినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు కార్యాలయంలో "ప్రజావాణి" నిర్వహణ



సంగారెడ్డి, మార్చి 30 (పోలీస్ నిఘా) : ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో "ప్రజావాణి" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ గారు ప్రత్యక్షంగా మాట్లాడి వారి ఫిర్యాదులను స్వీకరించారు. బాధితుల సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత అంశాలపై ఆయా పోలీస్ స్టేషన్‌ల ఎస్. హెచ్. ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ గారు మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ఎలాంటి భయాలు లేకుండా, ఎలాంటి మధ్యవర్తిత్వం అవసరం లేకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే "ప్రజావాణి" కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.


## సీసీ రోడ్లను సద్వినియోగం చేసుకోవాలి

### -మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్-



చెన్నారావుపేట, మార్చి 30 (పోలీస్ నిఘా) : మండలంలోని లింగా పురం గ్రామ ప్రజలు సీసీ రోడ్లను సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ అన్నారు నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవ రెడ్డి గారి సహ కారంతో ప్రజలకు మెరు గైన రోడ్ల రవాణా సౌక ర్యం కల్పించడానికి గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు జరు గుతున్నాయని ప్రజలం తా సీసీ రోడ్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ పురం అనిత రాంబా బు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షు డు మచ్చిక కుమారస్వా మిగౌడ్,మాజీ సర్పంచ్ మందాటి కుమారస్వా మి,మాజీ ఎంపీటీసీ అజ్మీర నంద్యా నాయక్, వార్డు సభ్యులు గుగులో తు భద్రు, ముది గొండ బాబు, తాళ్లపెల్లి రేణుక స్వామి,రాజులపాటి ఉమ,తౌర్రి రాజు, ఇంది రమ్మ కమిటీ సభ్యులు ఎలుగోయా శ్రీలత, ముదిగొండ అనిత, పంచా యతీ కార్యదర్శి అనిత,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు వెంగళ దాసు రామ్మూర్తి, ముదిగొండ చంద్రమౌళి,తలబోయిన రాజు,భూషణబోయిన ఐలయ్య,ముత్యాల శ్రీనివాస్, రెడ్డబోయిన రాజు,మామిండ్ల రాజు, బొంత రాజు,గొట్టే ఐల య్య,తప్పేట సూర య్య,దుర్గయ్య,స్వామి,మూగల రాకేష్,నరిగే శ్రీను,ఆరెల్లి కుమారస్వా మి,రాజులపాటి కృష్ణ, రామగిరి లక్ష్మణ్,తప్పేట అఖిల్,చరణ్ గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అమ్మ జిల్లోల ముడి 103వ జన్మదినం



శేరిలింగం పల్లి , మార్చి 30 (పోలీస్ నిఘా) : జయహో మాతా శ్రీ అమ్మ జిల్లోల ముడి 103 వ జన్మదినం పురస్కరించుకొని శేరిలింగం పల్లి తుల్జా భవాని దేవాలయం ప్రాంగణంలో ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్య వక్తగా ముఖ్య వ్యాఖ్యాతగా మధుర భారతి ఆచార్య మల్లా ప్రగడ శ్రీమన్నారాయణ మూర్తి గారు విచ్చేసి, అమ్మ గొప్పతనాన్ని అమ్మ ప్రేమ తత్వాన్ని,అమ్మ భోజనాలు అందరికీ ఎందుకు పెట్టదలుచుకున్నదో, జిల్లెల్ల మూడి ఎవరికైనా ఆకలితో రా వచ్చు గాని ఎవరు ఆకలితో తిరిగి వెళ్ళకూడదు అని అమ్మ తత్వాన్ని ఉపమాన ఉపమేయాలతో అందరికి చక్కగా వివరించారు. శ్రీరామనవమి లాగా ఉత్సవాలు ఏ విధంగా వాడ వాడలా జరుగుతున్నాయో అదే విధంగా జిల్లెల్ల మూడి అమ్మ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు వాడవాడలా జరగాలని గురువుగారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు ఎస్వీ ఎస్ నాగేశ్వరావు గారు, ఆచార్య.పమ్మి పవన్ కుమార్ పూర్వ విద్యార్థులు పార్థసారథి విజయపాల్ రెడ్డి ఏం శంకర్ సురేష్, యూ. హెచ్ క్యాంపస్ స్కూల్ ప్రిన్సిపాల్ పి మురళి, టి శ్రీనివాసరావు, జీవన్ మంగేష్కర్ అశోక్, పరశురాంసార,కృష్ణ ముదిరాజ్, తదితరులు, దాదాపుగా (1000) మంది వరకు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# ఘనంగా కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్ ప్రారంభోత్సవం

**రూ.50 వేల విలువైన పుస్తకాలను అందజేసిన సుశ్రుత ఫౌండేషన్**

**అధ్యక్షులు డాక్టర్ మాలోతు రవీందర్ చౌకీదార్**




నర్సంపేట, మార్చి 30 (పోలీస్ నిఘా) : ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపే టలో విద్యార్థుల భవి ష్యత్ పోటీ పరీక్షల సాధనకు తోడ్పడే ఉద్దేశంతో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ అతిథి మహబూబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ సుశ్రుత ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మాలోతు రవీందర్ చౌకీదార్ విద్యార్థుల పోటీ పరీక్షల సన్నద్ధ తకు ఉ పయోగపడే విధంగా రూ. 50,000/- విలువైన పోటీ పరీక్షల పుస్తకాలను కళాశాలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ బైరి సత్యనా రాయణ అధ్యక్షత వహించగా, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్ కోఆర్డినే టర్ డాక్టర్ ఎం. సోమ య్య ఆధ్వర్యం లో కార్యక్రమం విజయ వంతంగా నిర్వహిం చబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజ రైన డాక్టర్ మాలోతు రవీందర్ చౌకీదార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగాలు, బ్యాంకింగ్, రైల్వే, గ్రూప్స్, సివిల్స్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, పోలీస్ తదితర పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే సమ యపాలన, క్రమశిక్షణ, పటిష్టమైన పాఠ్య ప్రణాళిక, నిరంతర సాధన చాలా అవసర మని పేర్కొన్నారు. కళాశాల విద్యార్థులు గ్రామీణ నేపథ్యం నుంచే ఉన్నప్పటికీ, సరైన మార్గ దర్శకత్వం మరియు వనరులు లభిస్తే ఉన్నత స్థానా లను అధిరో హించగ లరని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. తను కూడా ఇలాంటి నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని అందు కోసమే తన స్వచ్ఛంద సంస్థ ద్వారా విద్యా, వైద్యానికి తన వంతు సహాయంగా తోడ్పాటు అందిస్తూ ముందుకు సాగుతున్నానని తెలి పారు. విద్యార్థి జీవి తంలో పోటీ పరీక్షలు ఒక మలుపు. వాటిలో విజయం సాధించాలంటే కేవలం చదవడం సరిపో దు; పట్టుదల, సమ యపాలన, ఆత్మవి శ్వాసం, మరియు నిరంతర సాధన కూడా అవసరం. నాకు సాధ్యబంగారం మైనంత మేరకు విద్యార్థుల భవిష్యత్ కోసం చేయూతనందించడం నా బాధ్యతగా భావి స్తున్నాను. ఈ పుస్తకాలు చదివే ప్రతి విద్యార్థి ఒక మంచి ఉద్యోగం సాధించి, కుటుంబానికి, సమాజానికి, దేశానికి సేవ చేయాలని నేను ఆశిస్తున్నాను. విజయం అనేది ఒక్కరోజులో రాదు; ప్రతిరోజూ క్రమశిక్షణతో ముందుకు సాగిన వారికే విజయ శిఖరాలు అందు తాయి అని ముఖ్యంగా ఆడపిల్లలు చదువులలో ముం దుండి సమాజాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బైరి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలంటే క్రమబద్ధమైన సాధన, సరైన మార్గదర్శకత్వం, మరియు నాణ్యమైన పుస్తకాలు ఎంతో అవసరం. అందుకే కళాశాలలో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషదాయకమని విద్యార్థులు వచ్చిన అతిథుల నుంచి స్ఫూర్తి పొంది ఉన్నత శిఖరాలను చేరాలని ఆకాంక్షించారు. కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. సోమయ్య మాట్లాడుతూ మన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ సూచనల ఆధారంగా విద్యార్థుల కోసం కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగింది అని దీని ప్రధాన లక్ష్యం విద్యార్థుల్లో పోటీ పరీక్షల పట్ల ఆసక్తి పెంపొందించడం, వారిని ప్రారంభ దశ నుంచే సిద్ధం చేయడం, మరియు వారికి సరైన మార్గనిర్దేశం చేయడం. ఇందులో భాగంగానే రెండు రోజుల క్రితం పోలీస్ శాఖకు సంబంధించిన ఉద్యోగాలపై అవగాహన కల్పించామని, కొనసా గింపుగా ఈ కార్యక్రమానికి పూనుకున్నామని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలంటే ప్రతిరోజూ చిన్నచిన్న లక్ష్యాలతో ముందుకు సాగి,భవిష్యత్ విజయాలకు మార్గదర్శక చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ సత్యనారాయణ కందాల, స్టాఫ్ సెక్రటరీ ఎం.ఎం.కె. రఫీముద్దీన్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్. కమలాకర్, కెరీర్ గైడెన్స్ సెల్ సభ్యులు డాక్టర్ బద్రు భూక్య,ఎన్. ఎస్. ఎస్. డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డా. రాంబాబు,ఎన్. సి. సి. ఆఫీసర్ డా. రాజీరు ఆర్. రుద్రాణి, గ్రంథాలయ పాలకులు గణేష్ తదితరులు పాల్గొని విద్యార్థులకు అమూల్యమైన సలహాలు, సూచనలు అందజేశారు. కళాశాల తరఫున డాక్టర్ మాలోతు రవీందర్ చౌకీదార్ గారికి రూ. 50 వేల విలువైన పుస్తకాలను అందజేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూతనందించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ అవగాహన & సెన్సిటైజేషన్ వర్క్‌షాప్

**సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో గీతం విశ్వవిద్యాలయం సంగారెడ్డిలో నిర్వహణ**



సంగారెడ్డి, మార్చి 30 (పోలీస్ నిఘా) : ఈరోజు గీతం (డీమ్డ్ టు బి యూని వర్సిటీ), సంగారెడ్డి క్యాంపస్‌లోని కిన్నెర హాల్‌లో, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో "స్టూడెంట్ ప్రోగ్రామ్ ఫర్ అవర్నెస్ అండ్ రెస్పాన్సిబుల్ సైబర్ స్పేస్" కార్యక్రమం నిర్వహించి, సైబర్ అవగాహన డ సెన్సిటైజేషన్ వర్క్‌షాప్ విజయవం తంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శ్రీమతి శిఖా గోయల్, ఐపిఎస్ గారి ఆదేశానుసారం ప్రారంభించబడినదిగా పేర్కొన్నారు. ఈ క్రమం ద్వారా విద్యార్థుల్లో పెరుగుతున్న సైబర్ ముప్పులు, ఆన్‌లైన్ భద్రత మరియు బాధ్యతాయుత డిజిటల్ వినియోగంపై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్. వి. హరికృష్ణ గారు, డీఎస్పీ, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మా ట్లాడుతూ, ఇటీవల కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరాన్ని వివరించారు. సురక్షితమైన ఆన్‌లైన్ అలవాట్లు పాటించడం, అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే నివేదించడం చాలా ముఖ్యమని విద్యార్థులకు సూచిం చారు. ఈ వర్క్‌షాప్‌లో ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు. వేణుగోపాల్ రెడ్డి గారు, డీఎస్పీ, సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సంగారెడ్డి సైబర్ నేరాల తాజా ధోరణులు, ముఖ్యంగా యుపిఐ మోసాలు, ఓటిపి ఫ్రాడ్స్ మరియు సోషల్ మీడియా హ్యాకింగ్‌పై అవగాహన కల్పించారు. శ్రీమతి శాలిని రాథోర్ గారు, హెడ్ – పీపుల్ & కల్చర్, ఇండియా ఫ్యూచర్ ఫౌండేషన్ యువతలో డిజిటల్ బాధ్యత, సైబర్ హైజీన్ మరియు ఆన్‌లైన్ నడవడికపై దృష్టి సారించారు. శ్రీమతి రష్మి శ్రీవాస్తవ గారు, ాఆఅూ, సైబరాబాద్ ? మహిళలు మరియు విద్యార్థులు ఎదుర్కొనే సైబర్ హరాస్మెంట్, సైబర్ స్టాకింగ్ వంటి సమస్యలపై వివరించి, సహాయం పొందే మార్గాలను తెలియజేశారు. శిఖర్ ద్వివేది గారు, సెక్యూరిటీ కన్సల్టెంట్, ఐఎఫ్ఎఫ్ సైబర్ సెక్యూరిటీ టూల్స్, పాస్‌వర్డ్ సెక్యూరిటీ, టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ వంటి అంశాలపై ప్రాక్టికల్ గైడెన్స్ అందించారు. సైబర్ మోసాలు, ఫిషింగ్ దాడులు, సోషల్ మీడియా దుర్విని యోగం, డేటా ప్రైవసీ, సైబర్ చట్టాలు వంటి అంశాల గురించి వివరించారు. వాస్తవ సంఘటనల ద్వారా విద్యార్థులకు సైబర్ నేరాలను ఎలా గుర్తించాలి, ఎలా నివారించాలి అనే విషయాలపై స్పష్టమైన మార్గదర్శకత్వం అందించారు. ఈ కా ర్యక్రమానికి సుమారు 300 మంది విద్యా ర్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సందే హాలను నివృత్తి చేసుకున్నారు. చివరగా, సు రక్షితమైన డిజిటల్ వాతావరణాన్ని నిర్మిం చడంలో ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తుచేశారు.

## పిఏసిఎస్ 68వ మహాసభలో చర్చించాల్సిన అంశాలు

### - సిబిఐ మండల కార్య దర్శి పత్తి అనంతరెడ్డి -



చెన్నారావుపేట , మార్చి 30 (పోలీస్ నిఘా) : మండల కేంద్రంలోని పిఏసిఎస్ 68వ సర్వ సభ్య సమావేశం ఈనెల 31న జరుపు తున్నట్లు సంఘం సీఈవో తెలుపుతూ కలపత్రాలు బుక్ లెట్ టు ఏర్పాటు చేసి ఏ గ్రామంలో కూడా రైతు లకు అందించ కుండా అధికారులను ఇటు రైతులను మోసం చేస్తూ సమావేశాన్ని గుట్టు చప్పుడుగా ముగించా లనుకుంటు న్నారని ఈ విషయం సంబంధిత డిసిఓ కి తెలుపగా నలు గురు ఐదుగురికి పంపి ణీ చేసి పత్రికా ప్రకటన చేశారు. ఈ యొక్క బుక్ లో అనవసరపు ఖ ర్చులు చూపుతూ లక్షలాది రూపాయలు కాచేస్తు న్నారన్నారు. ఇందులో ముఖ్యంగా ప్రచార ఖర్చులు అంటూ టెలి ఫోన్ చార్జీలంటూ ప్రయాణ ఖర్చులంటూ జీబు కిరాయిలంటూ వార్తాపత్రికలంటు పాలకవర్గ సమావేశం ఖర్చులంటూ కోట్లాది రూపాయలు దుబారా ఖర్చు చూపిస్తున్నారని అలాగే నిబంధనకు విరుద్ధంగా రాజ పల్లె గోదాము ముదిగొండ గోదాములు నిర్మించారు. జల్లి గోదాం నిర్మాణానికి భూమి కొనుగోలు చేయడం పాలకవర్గం ఎలాంటి సమావేశాలు ఏర్పాటు చేయకుండా ఏకపక్ష నిర్ణయాలతో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించారని ఈ విషయాలపై సమావేశంలో చర్చించాలని తప్పుడు నిర్ణయాలు తీసుకొని రైతాంగానికి అన్యాయం చేస్తున్నారని రైతులందరూ ఏకథాటిగా ఉండి ప్రశ్నించాల్సిన అవసరం ఆసన్నమైందానారు. గత మూడు నాలుగు నెలల క్రితం సహకార సంఘంలో జరిగిన అవినీతిపై జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన విచారణ చేపడుతున్నామని కాలయాపన చేస్తున్నారు. ఈ విషయంలో అధికారుల వాటా ఎంత? గత పాలకవర్గం వాటా ఎంతో? అర్థం కాక ఫిర్యాదు చేసిన వ్యక్తులు ప్రశ్నిస్తే దాటవేస్తున్నారని ఈ విషయంపై ప్రజలు ముక్తకంఠంతో ఖండించి పూర్తి విచారణ వెంటనే చేపట్టి బాధ్యులపై చర్య తీసుకుని అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్య తీసుకొని ఎంత ఆదాయాన్ని దుర్వినియోగం చేశారో!.. దానిని కూడా బాధ్యుల నుండి రాబట్టేలా చర్యలు చేపట్టాలని తీర్మానం చేపట్టేలా రైతులందరూ ఒకటవాలని అనంతరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# గిరిజన దర్బార్‌లో అర్జీల వెల్లువ

## సమస్యల త్వరిత పరిష్కారానికి ఐటీడీఏ పీఓ ఆదేశాలు



భద్రాచలం, మార్చి 30 (పోలీస్ నిఘా) : వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన కుటుంబాలు ఎంతో నమ్మకంతో తమ సమస్యలను గిరిజన దర్బార్‌లో విన్నవించుకుంటున్నాయని, ఆయా సమస్యలను సంబంధిత యూనిట్ అధికారులు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మం దిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి, వాటిని సంబంధిత అధికారులకు పంపించారు. అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎక్కువగా పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకార్ ద్వారా సబ్సిడీ రుణాలు, మత్స్యకార సంఘాల అనుమతులు, వ్యవసాయానికి కరెంటు, బోర్లు, మోటార్లు, జీవనోపాధి రుణాలు, ఉపాధి శిక్షణలు, ఆరోగ్య కేంద్రాల్లో పోస్టులు, దీర్ఘకాలిక రోగాల చికిత్సకు ఆర్థిక సహాయం, కళ్యాణ లక్ష్మి, రైతు బంధు వంటి పథకాల లబ్ధి, కిరాణా షాపులు ఏర్పా టు కోసం బ్యాంకు రుణాలు, గ్రామాల్లో తాగునీటి సౌకర్యం వంటి అంశాలపై అర్జీలు వచ్చినట్లు తెలిపారు. అలాగే సత్తుపల్లి, చర్ల, సింగరేణి, ఇల్లందు, దుమ్ముగూడెం, గుండాల, పాల్వంచ, మణుగూరు మండలాల నుంచి భూ సమస్యలు, ఉపాధి అవకాశాలు, సోలార్ విద్యుత్ కనెక్షన్లు, ఉద్యోగాలు, బ్యాంకు రుణాల కోసం గిరిజనులు దరఖాస్తులు చేసుకున్నారని పేర్కొన్నారు. గిరిజన దర్బార్‌లో వచ్చిన అన్ని అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ప్రత్యేక రిజిస్టర్‌లో భద్రపరుస్తూ, అర్హులైన వారికి విడతల వారీగా సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి,ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏడీఎంహెచ్వో సైదులు,రాంబాబు,డి టి ఆర్ ఓ ఎఫ్ లక్ష్మీనారాయణ, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఎల్ టి ఆర్ డిటి నాగేశ్వరరావు, మేనేజర్ ఆదినారాయణ, జేడియం హరికృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌమ్య, హౌసింగ్ ఏఈ హేమంత్ వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది వెంకటేశ్వర్లు, హరిత, తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతాల్లో ఫెరోమోన్ ట్రాప్స్ వినియోగం పెరగాలి

### -పిజెటిఏయు యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థినిలు-



మహబూబ్ నగర్, మార్చి 30 (పోలీస్ నిఘా) : స్థానిక గ్రామాల్లో పిజేటి ఏ యు యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థినిలు రైతులకు మార్గదర్శకత్వం అందిస్తూ ఫెరోమోన్ ట్రాప్స్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. పంటలను పురుగుల నుండి రక్షించడానికి ఇది సమర్థవంతమైన మరియు పర్యావరణ హితమైన పద్ధతి అని వారు తెలియజేస్తున్నారు. ఫెరోమోన్ ట్రాప్స్ అనేవి ప్రత్యేక వాసనల ద్వారా పురుగులను ఆకర్షించి పట్టుకునే పరికరాలు ముఖ్యంగా మగపురుగులను ఆకర్షించడం ద్వారా వాటి సంఖ్యను తగ్గించి పంటలకు నష్టం తగ్గిస్తుంది. వ్యవసాయ విద్యార్థినిలు గ్రామాల్లో ప్రదర్శనలు నిర్వహిస్తూ రైతులకు ట్రాప్స్ అమరికా విధానం నిర్వహణ గురించి వివరిస్తున్నారు. వరి మరియు కూరగాయల పంటల్లో ఈ పద్ధతి మంచి ఫలితాలు ఇస్తుందని వారు తెలియజేశారు. రైతులు ఈ కొత్త సాంకేతికతపై ఆసక్తి చూపుతూ రసాయన మందుల వినియోగాన్ని తగ్గించేందుకు ముందుకు వస్తున్నారు. ఈ చర్యల ద్వారా పర్యావరణ రక్షణతో పాటు పంటల రక్షణ పెరుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వ్యవసాయ విద్యార్థినిలు మహబూబ్నగర్ పరిసర ప్రాంతాల్లో రైతులకు చక్కటి అవగాహన కలిగిస్తున్నారు. దీంతో రైతులు వ్యవసాయ విద్యార్థినిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. వ్యవసాయ విద్యార్థినిల ఈ ప్రయత్నం గ్రామీణ వ్యవసాయ అభివృద్ధికి దోహదపడుతుందని స్థానికులు ప్రశంసిస్తున్నారు.

## వసతి గృహాలు, సంక్షేమ విద్యాలయాల్లో ఉంటున్న విద్యార్థులకు మెనూ ప్రకారం సమయానికి భోజనం పెట్టాలి: కలెక్టర్



వనపర్తి, మార్చి 30 (పోలీస్ నిఘా) : వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నిబంధనల ప్రకారం మెనూ అనుసరించి నాణ్యమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.సోమవారం ఈనాడు పత్రికలో ప్రచురితమైన మెనూ ..మేం పెట్టిందే తిను అనే శీర్షిక పై వచ్చిన ప్రతికూల వార్త పై కలెక్టర్ స్పందించారు. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం పెట్టని సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఎ. ఒ ను ఆదేశించారు. సంక్షేమ శాఖల అధికారులు హాస్టళ్లు, సంక్షేమ విద్యాలయాలను సందర్శించి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అనే విషయాల పై ఆరా తీయాలని, మెనూ ప్రకారం భోజనం పెట్టని సిబ్బంది పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అధికారులు క్షేత్రస్థాయిలో హాస్టళ్లు, సంక్షేమ విద్యాలయాలను సందర్శించి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు.

## ఫిర్యాదులపై పోలీసు అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలి

### సమస్యలు విన్న వెంటనే ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ సునితా రెడ్డి



వనపర్తి, మార్చి 30 (పోలీస్ నిఘా) : ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 09 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ సునిత రెడ్డికి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం ఫిర్యాదుల్లో భార్య భర్తల ఫిర్యాదులు, భూతగాదాల ఫిర్యాదులు, పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

## భక్తి శ్రద్ధల మధ్య శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం

### -భక్తులతో కలిసి పాల్గొన్న అంజయ్య యాదవ్-



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, మార్చి 30 (పోలీస్ నిఘా) : జానంపేట శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ భక్తులతో కలిసి భక్తి భావంతో తిలకించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతూ, వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి హాజరైన అంజయ్య యాదవ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి కూర్చొని కల్యాణ మహోత్సవాన్ని వీక్షిస్తూ, స్వామివారి దివ్య కృప ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. భక్తి, నమ్మకం మన జీవన విధానాన్ని మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, గోపాల్, ఎస్పీ శివ మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, కానుగు అనంతయ్య, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రం

## 23 ఏళ్ల నట ప్రస్థానంలో ఐకాన్ స్టార్!



మెగా-అల్లు ట్యాగ్ తో వెండి తెరకు పరిచయమైన అల్లు అర్జున్ చిత్ర పరిశ్రమలో ఎలా ఎదిగాడు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. ఎంత బ్యాక్ గ్రౌండ్ ఉన్నా? ట్యాలెంట్ లేనిది పైకి రాలేదు. బ్యాకప్ అన్నది ఎంట్రీ కార్డుగా వినియోగించుకుని కష్టపడి పైకొచ్చిన నటుడు బన్నీ. నేడు బన్నీ గ్లోబల్ స్థాయిలో ఐకాన్ స్టార్ గా ఎదిగిన అల్లు అర్జున్ ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం. సరిగ్గా 2003 మార్చి 28న గంగోత్రి సినిమాతో హీరోగా పరిచయమైన బన్నీ 2026 మార్చి 28 నాటికి విజయ వంతంగా 23 ఏళ్ల సినీ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ రెండు దశాబ్దాల కాలంలో బన్నీ కేవలం నటుడిగానే కాదు. తనదైన స్టైల్, డ్యాన్స్, మేనరిజమ్స్‌తో భారతీయ సినిమాపై చెరగని ముద్ర వేశారు. ఆరంభంలో విమర్శలు ఎదురైనప్పటికీ సుకుమార్ దర్శకత్వంలో రిలీజ్ అయిన ఆర్య చిత్రంతో అల్లు అర్జున్ కెరీర్ మలుపు తిరిగింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద సృష్టించిన ప్రభంజనం బన్నీని యూత్ ఐకాన్‌గా మార్చేసింది. అక్కడి నుండి బన్నీ, దేశముదురు, పరుగు వంటి చిత్రాలతో మాస్ , క్లాస్ ఆడియన్స్‌కు దగ్గరయ్యారు. ముఖ్యంగా డ్యాన్స్‌లో ఆయన చేసే ప్రయోగాలు తెలుగు సినిమా స్థాయిని పెంచాయి అనడంలో అతిశయోక్తి లేదు.ప్రతి సినిమాకు తనను తాను మలుచుకోవడం బన్నీ ప్రత్యేకత. వేదం'లో కేబుల్ రాజుగా,రుద్రమదేవిలో గోన గన్నారెడ్డిగా బన్నీ నటనలో వైవిధ్యంతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. స్టైలిష్ స్టార్ నుండి 'ఐకాన్ స్టార్'గా మారే క్రమంలో ఆయన ఎంచుకున్న కథలు, పాత్రలు ఆయనలోని పరిణతిని చాటి చెప్పాయి. 'రేసు గుర్రం, సరైనోడు, అల వైకుంఠపురములో వంటి బ్లాక్‌బస్టర్లు బన్నీని టాలీవుడ్ టాప్ లీగ్‌లో నిలబెట్టాయి. అల్లు అర్జున్ కెరీర్‌లో పుష్ప: ది రైజ్ ఒక మైలురాయి. ఈ చిత్రంతో ఆయన క్రేజ్ దేశ సరిహద్దులు దాటింది. తగ్గేదే లే అనే డైలాగ్ గ్లోబల్ సెన్సేషన్‌గా మారింది. ఉత్తమ నటుడిగా పుష్పరాజ్ పాత్రతో జాతీయ అవార్డు అందుకున్న మొదటి తెలుగు హీరోగా చరిత్ర సృష్టించాడు. తెలుగు సినిమా కీర్తిని దశదిశలా వ్యాపింపజేశాడు. పుష్ప 2: ది రూల్ కూడా రికార్డుల వేటను కొనసాగిస్తూ ఆయన బాక్సాఫీస్ స్టామినాను మరోసారి నిరూపించింది. ఆ చిత్రం ఏకంగా 1800 కోట్ల వసూళ్లను సాధించి రికార్డు పరంగా ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రెండవ చిత్రంగా నిలిచింది. ప్రస్తుతం బన్నీ 22వ చిత్రం అట్లీ దర్శకత్వంలో గ్లోబల్ స్థాయిలో ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విజయం సాధిస్తే గనుక బన్నీ ఇమేజ్ గ్లోబల్ రేంజ్ రీచ్ అవుతుంది. బన్నీ తదుపరి చిత్రాల ప్రణాళిక కూడా అంతే స్ట్రాంగ్ ఉంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న 23 చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నాడు. అలాగే సందీప్ రెడ్డి వంగా, ఆదిద్యధర్ వంటి సంచలన దర్శకుల్ని లైన్ లో పెడుతున్నాడు. అలాగేసుకుమార్ తో 'పుష్ప 3: ది రాంపేజ్ కోసం రెడీ అవుతున్నాడు. ఈ చిత్రాన్ని 2029లో పట్టాలెక్కించాలన్నది ప్లాన్ .23 ఏళ్ల ఈ సుదీర్ఘ ప్రయాణంలో బన్నీ సాధించిన విజయాలు కేవలం ఆరంభం మాత్రమే. నటుడిగా ప్రపంచ సినిమాను శాషించే స్థాయికి చేరుకోవాలన్నది బన్నీ లక్ష్యం. ఆ సాధన దిశగా ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నాడు. నటుడిగానే కాదు బన్నీ వ్యక్తిత్వం కూడా ఎంతోమందికి ఆదర్శం. క్రమశిక్షణ, కఠిన శ్రమ , అభిమానుల్లో ఆయనకు ఉన్న గౌరవం ప్రత్యేకమైన స్థానంలో నిలబెట్టాయి. సోషల్ మీడియాలో అత్యధిక ఫాలోయింగ్ ఉన్న దక్షిణాది హీరోలలో ఒకరిగా రికార్డు ఉంది. బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ లోనూ బన్నీ అగ్రగామిగా కొనసాగుతున్నాడు.

## సమ్మర్ వార్ స్టార్ట్.. హిట్ కొట్టేది ఏ మూవీ?






రెండు నెలలుగా నిస్సత్తువగా కనిపించిన టాలీవుడ్ బాక్సాఫీస్‌కు మార్చి మూడో వారం కొంత ఊపిరి పోసింది. ముఖ్యంగా దురంధర్2, ఉస్తాద్ భగత్‌సింగ్ రిలీజులతో థియేటర్ల వద్ద మళ్లీ ప్రేక్షకుల రద్దీ కనిపించింది. తొలి వీకెండ్‌లో ఈ రెండు సినిమాలు మంచి ఓపెనింగ్స్ సాధించగా, రెండో వారం ట్రెండ్ మాత్రం బలహీనపడింది. హిందీ సినిమా అయిన దురంధర్2 మెట్రో సిటీల మల్టీప్లెక్సుల్లో కొంతవరకు నిలబడుతున్నా, సింగిల్ స్క్రీన్స్‌లో మాత్రం కలెక్షన్లు గణనీయంగా పడిపోయాయి. తెలుగు వెర్షన్ ఇప్పటికే స్లో అయింది. ఇక పవన్ కళ్యాణ్ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ విషయంలో స్టార్ పవర్ మొదటి మూడు రోజులు బాక్సాఫీస్‌ను నడిపించినా, కంటెంట్ బలం లేకపోవడం స్పష్టంగా కనిపించింది. మంచి టాక్ లేని కారణంగా ఫస్ట్ వీకెండ్ తర్వాత సినిమా నిలదొక్కుకోలేకపోయింది. స్టార్ ఇమేజ్ కంటే కంటెంట్ ముఖ్యమని ఇది మరోసారి నిరూపించింది. మంచి కంటెంట్ ఉంటే భాషా అడ్డంకులు దాటుకుని సినిమాలు రన్ అవుతాయని దురంధర్2 కొంతవరకు నిరూపించినా, అది కూడా స్థిరంగా నిలబడలేకపోవడం గమనార్హం. ఇప్పుడు ప్రేక్షకుల దృష్టి నెక్స్ట్ వీకెండ్ వచ్చే రిలీజ్‌లపైకి మళ్లింది. ముఖ్యంగా బైకర్, రాకాస సినిమాలపై ఆసక్తి పెరుగుతోంది. బైకర్ టీజర్, ట్రైలర్ మంచి రెస్పాన్స్ తెచ్చుకోవడంతో ఇది కంటెంట్ డ్రివెన్ ఫిల్మ్‌గా కనిపిస్తోంది. సంక్రాంతికి హిట్ అందుకున్న శర్వానంద్ ఈ మూవీతో మరోసారి తన ఫామ్‌ను కొనసాగిస్తాడా అన్న ఆసక్తి నెలకొంది. మరోవైపు యూత్‌కు దగ్గరైన కాన్సెప్ట్‌తో రాకాస కూడా ఆకట్టుకుంటోంది. కామెడీ, థ్రిల్ మిక్స్‌తో ఈ సినిమా మంచి ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం యూత్ ఆడియన్స్ కూడా బాక్సాఫీస్ ట్రెండ్‌ను ప్రభావితం చేస్తున్నారు. డబ్బింగ్ సినిమాల కంటే స్ట్రైట్ తెలుగు కంటెంట్‌కు ప్రాధాన్యం ఇస్తున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. సోషల్ మీడియా ప్రభావం వల్ల మంచి టాక్ ఉన్న సినిమాలకే ప్రాధాన్యం పెరుగుతోంది. దీంతో ఓపెనింగ్స్ కంటే సస్టైనబిలిటీ ముఖ్యమవుతోంది. ఈ నేపథ్యంలో బైకర్, రాకాస పోటీ ఆసక్తికరంగా మారింది. ఈ రెండు సినిమాలు సక్సెస్ అయితేనే బాక్సాఫీస్ మళ్లీ ట్రాక్‌లోకి వచ్చే అవకాశముంది. లేదంటే స్లంప్ కొనసాగుతుందనే భయం ట్రేడ్‌లో వ్యక్తమవుతోంది.

## నాన్న కల కోసం హీరోయిన్‌గా!



సాధారణంగా మధ్యతరగతి కుటుంబాల్లో పిల్లలు డాక్టర్లో? ఇంజనీర్లో? కావాలని తల్లిదండ్రులు కోరుకుంటారు. ముఖ్యంగా సినిమా రంగుల ప్రపంచం అంటే ఒక రకమైన భయం, అభద్రతా భావం ఉండటం సహజం. కానీ నటి మాళవిక నాయర్ విషయంలో కథ పూర్తిగా భిన్నం. తన తండ్రి కన్న కలనే తన శ్వాసగా మార్చుకుని నేడు టాలీ వుడ్‌లో ప్రతిభావంతమైన నటిగా ఆమె గుర్తింపు తెచ్చుకున్నారు. సినిమా నేపథ్యం లేకపోయినప్పటికీ మాళవిక తండ్రికి వెండితెరపై మెరవాలనే బలమైన కోరిక ఉండేది. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆయన నటుడు కాలేకపోయారు. అయితే తనలో మిగిలిపోయిన ఆ అసంతృప్తిని తన కుమార్తె విజయంలో వెతుక్కున్నారు. తండ్రి ఆశయాన్ని కుమార్తెపై బలవంతంగా రుద్దకుండా ఆమెలోని నటన పట్ల ఉన్న ఆసక్తిని గమనించి ఆమెను ప్రోత్సహించి సరైన మార్గంలో నడిపించారు. చాలామంది తల్లిదండ్రులు సినిమా అంటే వద్దు అని వారించే ఈ రోజుల్లో, మాళవిక తండ్రి ఆమెకు వెన్నుముకగా నిలిచారు. కేరళకు చెందిన బ్యూటీ తెలుగులో 'ఎవడే సుబ్రహ్మణ్యం', 'కల్యాణ వైభోగమే' విజేత సహా దాదాపు పది సినిమాల్లో నటించి తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుంది. గ్లామర్ కంటే నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తండ్రి గర్వపడేలా కెరీర్‌ను నిర్మించుకుంటుంది. ఈ ప్రయాణం అంత సులభంగా సాగలేదు. బయటి వ్యక్తులకు సినిమా గ్లామర్ కనిపిస్తుంది కానీ దాని వెనుక ఉండే శ్రమ, ఒత్తిడి మాళవిక తండ్రికి తెలుసు. అందుకే ఆమె చదువును దెబ్బతినయకుండా సినిమా రంగంలో మెళ కువలు నేర్చుకునేలా ఆయన జాగ్రత్త పడ్డారు. తన తండ్రి తనపై ఉంచిన నమ్మకమే తనను ఈ స్థాయికి చేర్చిందని మాళవిక పలు ఇంటర్వ్యూల్లో ఎమోషనల్‌గా చెప్పుకొచ్చారు. అలాగే అమ్మడు చదవుల్లోనూ మంచి బ్రిలియంట్. పుస్తకాల పురుగు. తనకంటూ ప్రత్యేకమైన లైబ్రరీ కూడా ఉంది. చదవడం కోసమే గంటల పాటు సమయాన్ని కేటాయిస్తుంది. ఎవరికైనా చదవమంటే బోర్ కొడుతుంది. కానీ మాళవికను చదవుకోమంటే? ఆ చదువుకే చిరాకు పుట్టించేలా చదువుతుతుందిట. నేటి తరానికి మాళవిక నాయర్ ప్రయాణం చక్కని ఉదాహరణ. తల్లిదండ్రుల ప్రోత్సాహం, పిల్లల కృషి తోడైతే ఏ రంగంలోనైనా రాణించవచ్చని ఆమె నిరూపించారు. తన తండ్రి కన్న కలని సాకారం చేయడమే కాకుండా తనదైన సహజసిద్ధమైన నటనతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లోస్థానాన్ని పదిలం చేసుకుంటుంది. త్వరలో 'బైకర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో అమ్మడు శర్వానంద్ కు జోడీగా నటించింది. ఈ సినిమాపై మంచి అంచనాలున్నాయి. అలాగే పాన్ ఇండియా లో రిలీజ్ అయిన 'కల్కి 2898'లో కూడా మాళవిక నటించింది. 'కల్కి 2' లో కూడా మాళవిక పాత్ర ఉంటుందని నమ్ముతుంది. ఎందుకంటే తనలో ట్యాలెంట్ గుర్తించి తొలుత అవకాశం ఇచ్చింది నాగ్ అశ్విన్. అప్పటి నుంచి నాగీ తన ప్రతీ సినిమాలోనూ భాగం చేస్తున్నారు.

## ఆదర్శ కుటుంబంలో అదే మెయిన్ హైలైట్



టాలీవుడ్‌లో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్‌కు మళ్లీ బలమైన ఊపు తీసుకురాబోతున్న ప్రాజెక్ట్‌గా వెంకటేష్ దగ్గుబాటి- త్రివిక్రమ్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న ఆదర్శకుటుంబం ఇప్పటికే హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా వెంకీ టైమింగ్, త్రివిక్రమ్ పంచ్ లకు నవ్వుల పండుగ ఖాయమనే ఫార్ములాతో ఈ సినిమా ప్రేక్షకులకు పూర్తి స్థాయి వినోదాన్ని అందించబోతుందనే సంకేతాలు బలంగా కనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఈ సినిమా గురించి ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ వినిపిస్తోంది. సినిమాలో ప్రీ క్లైమాక్స్‌లో వచ్చే స్పెషల్ కామెడీ ఎపిసోడ్ ఈ ప్రాజెక్ట్‌కు కీలక హైలైట్‌గా నిలవనుందని సమాచారం. వెంకటేశ్‌కు ఉన్న సహజమైన కామెడీ టైమింగ్‌కు, త్రివిక్రమ్‌కు ప్రత్యేకమైన పంచ్ డైలాగ్స్ కలిస్తే వచ్చే ఎంటర్‌టైన్‌మెంట్ ఎలా ఉంటుందో ఇప్పటికే ప్రేక్షకులు పలుమార్లు చూసారు. ఈసారి ఆ మ్యాజిక్‌ను మరింత పెద్ద స్థాయిలో రిపీట్ చేయాలనే ప్లాన్ కనిపిస్తోంది. ఈ కాంబినేషన్‌పై క్రేజ్‌కు మరో ప్రధాన కారణం గతంలో వీరి కలయికలో వచ్చిన క్లాసిక్ సినిమాలు నువ్వు నాకు నచ్చావు, మల్లీశ్వరి సినిమాలు. ఈ సినిమాల్లో త్రివిక్రమ్ రైటింగ్, వెంకీ నటన కలిసి సృష్టించిన నాస్టాల్జియా ఇప్పటికీ ప్రేక్షకుల్లో తాజాగా ఉంది. ఇప్పుడు అదే జోడీ మళ్లీ కలిసి రావడం సహజంగానే ఎగ్జైట్మెంట్ ను రెట్టింపు చేస్తోంది. త్రివిక్రమ్ మార్క్ రైటింగ్ ఈ సినిమాకు ప్రధాన బలం అవుతుందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. కేవలం కామెడీ మాత్రమే కాదు, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో కూడిన పదునైన డైలాగ్స్, సింపుల్ సన్నివేశాల్లోనే హ్యూమర్‌ను తీసుకురావడంలో ఆయనకు ఉన్న నైపుణ్యం ఈ సినిమాను ప్రత్యేకంగా నిలబెట్టే అవకాశం ఉంది. ముఖ్యంగా వెంకటేశ్ పాత్రను ఫ్యామిలీ ఆడియన్స్‌కు దగ్గరగా ఉండేలా, హ్యూమర్‌తో పాటు ఎమోషన్స్ ను మేళవించి డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. నిర్మాణ సంస్థ హారికా హాసినీ క్రియేషన్స్ కూడా ఈ సినిమా క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా రూపొందిస్తున్నారని, టెక్నికల్‌గా రిచ్‌గా, విజువల్‌గా ఆకట్టుకునేలా ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఇక సమ్మర్ రిలీజ్ స్ట్రాటజీ కూడా ఆసక్తికరంగా మారింది. సమ్మర్ లో ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు ఎక్కువగా వచ్చే సమయంలో ఈ సినిమాను రిలీజ్ చేయాలని ప్లాన్ చేయడం బాక్సాఫీస్ దృష్ట్యా కీలక నిర్ణయం. రీసెంట్ టైమ్స్ లో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్‌కు మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో, ఈ సినిమా అదే ట్రెండ్‌ను క్యాష్ చేసుకునే అవకాశముంది. సోషల్ మీడియాలో కూడా ఈ ప్రాజెక్ట్‌పై బజ్ రోజురోజుకీ పెరుగుతోంది. వెంకీ ఫ్యాన్స్ ఈ సినిమాలో పాత స్టైల్ కామెడీని మళ్లీ చూడాలని ఆశిస్తున్నారు. త్రివిక్రమ్ ఫ్యాన్స్ మాత్రం ఆయన పంచ్ డైలాగ్స్, ఎమోషనల్ కంటెంట్‌పై ఎక్కువగా అంచనాలు పెంచుకున్నారు. మొత్తం మీద చూస్తే, కంటెంట్ బలంగా ఉండటం, వెంకీ- త్రివిక్రమ్ హిట్ కాంబినేషన్, సమ్మర్ రిలీజ్.. ఇవన్నీ కలిసి ఆదర్శకుటుంబంను సక్సెస్ ట్రాక్‌లో నిలబెట్టే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

## బాలయ్య కోసం జిగిల్ రాణినే దించుతున్నారా?



నటసింహ బాలకృష్ణ 111వ చిత్రం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. 'వీరసింహారెడ్డి' వంటి మాస్ బ్లాక్ బస్టర్ తర్వాత ఇద్దరి కలయికలో రూపొందుతున్న మరో మాస్ చిత్రం కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇప్పటికే ఇందులో ఓ హీరోయిన్ గా లేడీ సూపర్ స్టార్ నయనతార ఎంపికైంది. ఇప్పటికే ఇద్దరి కాంబినేషన్ లో కొన్ని హిట్ సినిమాలున్నాయి. ఈ నేపథ్యంలో ఈ కాంబో ఫెయిలవ్వదనే సెంటిమెంట్ కూడా సినిమాకు కలిసొస్తుంది. తాజాగా ఈ చిత్రంలో మరో నాయికగా పూజాహెగ్డే పేరును పరిశీలిస్తున్నట్లు చర్చకొచ్చింది. అదే నిజమైతే పూజాహెగ్డే కల సాధ్యమైనట్టే. ప్రస్తుతం పూజా హెగ్డే తెలుగులో బలమైన కమ్ బ్యాక్ కోసం ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే. సౌత్ కంబ్యాక్ అనంతరం చేతిలో తమిళం మరియు హిందీలో కొన్ని పెద్ద ప్రాజెక్టులు ఉన్నప్పటికీ టాలీవుడ్‌లో మళ్ళీ తన మార్కు చూపే ప్రయత్నాలు చాలా కాలంగా చేస్తోంది. కానీ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని దర్శక, నిర్మాతలు అమ్మడిని లైట్ తీసుకున్నారు. దాదాపు నాలుగేళ్లగా తెలుగు అవకాశం కోసం ఎదురు చూస్తోంది. ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తున్నా? ఫలించడం లేదు. ఈ క్రమంలోనే బాలయ్య - గోపీచంద్ మలినేని ప్రాజెక్టు కోసం అమ్మడి పేరు పరిశీలనకు రావడం ఆసక్తికరంగా మారింది. ఇటీవలే ఓ తెలుగు చిత్రంలో ఐటం సాంగ్ లో నటిస్తుందనే ప్రచారం తెరపైకి వచ్చిన నేపథ్యంలో వాటిని అమ్మడు వెంటనే ఖండించింది. హీరోయిన్ పాత్రలు తప్ప మళ్లీ ఐటం పాటల్లో నటించేది లేదు అన్నట్లు వ్యాఖ్యానించింది. అంతలోనే బాలయ్య సరసన ఛాన్స్ అంటూ వార్తలు రావడం ఆసక్తికరం. మరి తుదిగా అమ్మడు ఎంపిక అవుతుందా? లేదా? అన్నది చూడాలి. ఇప్పటికే పూజాహెగ్డే వయసు కూడా 35 దాటేసింది. ఈ నేపథ్యంలో సీనియర్ హీరోలకు అమ్మడు పర్ఫెక్ట్ ఛాయిస్ అవుతుంది. బాలయ్య తో ఛాన్స్ కన్ఫమ్ చేసుకుంటే మిగతా సీనియర్లు కూడా కన్సిడర్ చేసే అవకాశం ఉంటుంది. మురుగున పడిన భామలకు లిఫ్ట్ ఇవ్వడం బాలయ్యకు అలవాటే. గతంలో ప్రగ్యా జైశ్వాల్, సోనాల్ చౌహాన్ ని అలాగే అవకాశాలు కల్పించారు. మరి పూజాహెగ్డేకు బాలయ్య ఛాన్స్ నిజమే అయితే? అమ్మడి పంట పడినట్లే.

## మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు

# చెల్లూరి నారాయణరావు లొంగుబాటు

### భారీగా ఆయుధ డంప్ స్వాధీనం: ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్




అమరావతి, మార్చి 30 (పోలీస్ నిఘా) : మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి చెల్లూరి నారాయణరావు ఎలియాస్ సోమన్న ఏపీ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఆయనతో పాటు స్పెషల్ జోనల్ కమిటీ, డివిజినల్, ఏరియా కమిటీలకు చెందిన మావోయిస్టులు లొంగిపోయినట్లు డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. ఆ మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధ డంప్ స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ సందర్భంగా చెల్లూరి నారాయణరావు మాట్లాడుతూ గతంలో పోలిస్తే ఇప్పుడు పరిస్థితులు చాలా మారాయన్నారు. గ్రామీణ ప్రాంతాలకు కూడా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు వెళుతున్నాయని చెప్పారు. మావోయిస్టు ఉద్యమం కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. సాయుధ పోరాటాన్ని వదిలిపెట్టి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని లొంగిపోయినట్లు వివరించారు. శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం బాతుపురం గ్రామానికి చెందిన చెల్లూరి నారాయణరావు దాదాపు 35 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నారు. 1989-90 మధ్య అప్పటి పీపుల్స్ వార్‌లో చేరిన నారాయణరావు అంచెలంచెలుగా ఎదిగారు. మిలిటరీ ఆపరేషన్స్‌లో దిట్టగా పేరొందారు. ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీలో కీలకంగా వ్యవహరిస్తూ ఆ ప్రాంతంలో మావోయిస్టు పార్టీ ఎదుగుదలకు పనిచేశారు. గతేడాది జూన్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా ఉన్న గాజర్ల రవి సహా కీలక నాయకురాలు అరుణ, మరికొందరు ప్రాణాలు కోల్పోవడంతో.. చెల్లూరి ఆ బాధ్యతలు చేపట్టారు. అనేక ఆపరేషన్లు నిర్వహించారు. ఆయనపై ఏపీ, ఒడిశాల్లో అనేక కేసులున్నాయి.

ఇరు రాష్ట్రాల్లోనూ భారీ మొత్తాల్లో నగదు రివార్డులున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో మావోయిస్టు ఉద్యమానికి కేంద్రంగా ఉన్న ఉద్దానం ప్రాంతం నుంచి చెల్లూరి నారాయణరావు వచ్చారు.

# డిసెంబర్‌లోపు మరో 4.50 లక్షల ఇళ్లు ఇస్తాం

### టిడ్కో ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు




తిరుపతి, మార్చి 30 (పోలీస్ నిఘా) : పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ నిర్ణయమని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండోసారి గృహప్రవేశాలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల గృహప్రవేశాలు జరుగుతున్నాయని చెప్పారు. తిరుపతి జిల్లాలో 15,659 ఇళ్లు నిర్మించి ఇస్తున్నామన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 5.50 లక్షల ఇళ్లు నిర్మించి ఇచ్చామని, డిసెంబర్‌లోపు మరో 4.50 లక్షల ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పారు. తిరుపతి జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు పుదూరులోని టిడ్కో ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్కులు, వాకింగ్ ట్రాక్ ఇతర మౌలిక సదుపాయాలతో ఈ గృహ సముదాయాలను నిర్మించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. అర్బన్ కింద కేంద్రం ఇచ్చిన డబ్బులను గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందన్నారు. " గత ప్రభుత్వం రూ.816 కోట్లు అప్పు పెట్టింది. నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో ఇళ్లు కట్టేందుకు యత్నించింది. పేదలు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితి కల్పించింది. పోలవరాన్ని నాశనం చేసింది. గోదావరి పుష్కరాల కంటే ముందే.. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం. ఏపీకి సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉంది. మత్స్యకారులకు ఉపయోగపడాలి. వేట నిషేధం సమయంలో ఇచ్చే ఆర్థికసాయాన్ని రూ.20వేలకు పెంచాం. సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తున్నాం. సాంకేతికతతో ఎప్పటికప్పుడు అనుసంధానం చేస్తున్నాం. మనమిత్ర, వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. నిన్ననే అమరావతి రాజధానిపై తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. చట్టం రూపుదాల్చాక రాజధానిని ఎవరూ కదల్చలేరు. హైదరాబాద్, చెన్నై కంటే అమరావతిని నెంబర్ వన్‌లో నిలబెడతాం. 63 లక్షల మందికి మొదటి తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నాం. స్త్రీశక్తి కింద మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. అభివృద్ధి కార్యక్రమాలతోపాటు సంక్షేమం అందిస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

# సహజీవన జంటలకు కుటుంబ హోదా

### జనగణనపై కేంద్రం




న్యూఢిల్లీ, మార్చి 30 : దేశవ్యాప్తంగా జనగణనకు సిద్ధమైన కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలకు సంబంధించిన నిబంధనల్లో కీలక మార్పులు చేసింది. ఈసారి సహజీవన జంటలకు కుటుంబ హోదా ఇవ్వనున్నట్లు కేంద్రం ప్రకటించింది. చాలాకాలంగా కలిసి ఉంటున్న వారిని ఇకపై ఒకే కుటుంబంగా గుర్తించాలని నిర్ణయం తీసుకున్నట్టు తాజాగా వెల్లడించింది. ఈమేరకు జనగణన ప్రక్రియ వివరాలను రిజిస్ట్రార్ జనరల్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ సోమవారం మీడియాకు వివరించారు. ప్రస్తుతం జరగనుంది 16వ జనగణన. ఈ ప్రక్రియ ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కానుంది. రెండు దశల్లో దీన్ని చేపట్టనున్నారు. తొలి దశలో భాగంగా గృహ గణన చేపట్టనున్నారు. మొబైల్ యాప్ ద్వారా అధికారులు ఇంటింటికీ వెళ్లి ఇళ్ల వివరాలు సేకరించనున్నారు. రెండో దశలో జనాభా లెక్కల సేకరణ ఉంటుంది. దీన్ని వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించనున్నారు. ఇంతకుముందెప్పుడూ లేనివిధంగా తొలిసారి స్వయంగా వివరాల నమోదుకు కేంద్రం ఈసారి అవకాశం కల్పించింది. జనగణన కోసం 33 ప్రశ్నలతో ఓ ప్రశ్నావళిని రూపొందించారు. ఇంటి యజమాని, అతని వ్యక్తిగత వివరాలు, కులం, కమ్యూనిటీకి సంబంధించిన వివరాలను ఇవ్వాల్సిఉంటుంది. ఇంట్లో ఉండే వారి సంఖ్య, వారి వయసు వంటి వివరాలను అధికారులు నమోదు చేసుకుంటారు. ఫోన్లు, ఇంటర్నెట్, వాహనాలు (సైకిల్, స్కూటర్, బైక్, కారు, జీపు, వ్యాన్), గృహోపకరణాలు (రేడియో, టీవీ) వంటి వస్తువుల యాజమాన్యం గురించి ప్రజలను అడుగుతారు. తృణధాన్యాల వినియోగం, తాగునీటి వనరులు, మరుగుదొడ్ల వాడకం, వంటగది సౌకర్యాలు, వంటకు వినియోగించే ఇంధనం వివరాలు సేకరిస్తారు. ఈ వివరాలన్నీ అత్యంత గోప్యంగా ఉంటాయని రిజిస్ట్రార్ జనరల్ వెల్లడించారు. మన దేశంలో సాధారణంగా పదేళ్లకోసారి జనగణన నిర్వహిస్తారు.

ఆఖరిగా 2011లో జనాభా లెక్కలు సేకరించారు. కొవిడ్ కారణంగా 2021లో నిర్వహించాల్సిన జనగణనకు ఆటంకం ఏర్పడింది.

## గ్యాస్, పెట్రోల్ కొరత..

# ఇక 'కిరోసిన్' పంపిణీ



న్యూఢిల్లీ, మార్చి 30 : పశ్చిమాసియా ఉద్రిక్తతలు మన వంట గదిలోనూ మంట పెట్టాయి. హర్మూజ్ జలసంధిలో చమురు రవాణాకు అంతరాయం ఏర్పడటంతో దేశంలో గ్యాస్, ఇంధనాల కొరత నానాటికీ తీవ్రమవుతోంది. దీంతో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వంట గ్యాస్ సమస్య తగ్గించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అన్ని రాష్ట్రాలకు సుపీరియర్ కిరోసిన్ పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు చమురు మంత్రిత్వశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ పంపిణీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. కేవలం వంట, దీపాలు వెలిగించడం కోసమే షరతులకు లోబడి ఈ పంపిణీని చేపట్టనున్నట్లు కేంద్రం తెలిపింది. దీంతో పాటు లైసెన్స్ పొందిన సర్వీస్ స్టేషన్‌లలో 2,500 లీటర్ల వరకు కిరోసిన్ నిల్వ చేసుకునేందుకు వెసులుబాటు కల్పించింది. 60 రోజుల పాటు లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని కేంద్రం తెలిపింది. సుపీరియర్ కిరోసిన్ ఆయిల్ అనేది ముడిచమురు రిఫైనరీ ప్రక్రియ నుంచి వచ్చే ఉప ఉత్పత్తి. ఇది అత్యంత శుద్ధి చేసిన కిరోసిన్. దీన్ని ప్రధానంగా వంటకు, దీపాలు వెలిగించేందుకు వినియోగిస్తారు. సాధారణ లో-గ్రేడ్ కిరోసిన్‌తో పోలిస్తే ఇందులోనుంచి వెలువడే వాయువులు తక్కువ. పొగ కూడా తక్కువగా వెలువడుతుంది.

## రాజీనామా చేసిన నితీష్ కుమార్



బీహార్, మార్చి 30 : బిహార్ రాజకీయ దిగ్గజం, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. సోమవారం (మార్చి 30, 2026) ఆయన తన శాసన మండలి సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈనెలలో ఆయన రాజ్యసభకు ఎన్నిక కావడంతో, రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఒకేసారి రెండు సభల్లో సభ్యత్వం కొనసాగించడం సాధ్యం కాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. సోమవారం నితీష్ కుమార్ తన రాజీనామా పత్రాన్ని నేరుగా శాసనమండలి కార్యాలయానికి పంపారు. దీనిని మండలి తాత్కాలిక చైర్మన్ ఆమోదించినట్లు సమాచారం. తాజా సమాచారం ప్రకారం, నితీశ్ కుమార్ ఏప్రిల్ 9న రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశముంది. ఇప్పటివరకు పదిసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన కెరీర్‌ను "కూటమి రాజకీయాల్లో మాస్టర్ క్లాస్"గా అభివర్ణిస్తారు.

## ఏఐ వీడియోలతో అప్రమత్తంగా ఉండాలి

### -అస్సాం కార్యకర్తలకు మోదీ దిశానిర్దేశం-



న్యూఢిల్లీ, మార్చి 30 : క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించడంపై దృష్టి పెట్టాలని, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ కార్యకర్తలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశం చేశారు. అస్సాం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నమో యాప్ ద్వారా 'మేరా బూత్ సబ్‌సే మజబూత్ సంవాద్' ప్రోగ్రాంలో ప్రధాని సోమవారంనాడు పాల్గొన్నారు. అస్సాంలో బీజేపీ-ఎన్డీయే మూడోసారి ఘనవిజయం సాధించేందుకు కార్యకర్తలు చేస్తున్న కృషిని ప్రశంసించారు. కూటమికి రాష్ట్రంలో సంపూర్ణ మద్దతు ఉందని, కార్యకర్తల ఫీడ్‌బ్యాక్‌తో ప్రచారం మరింత పటిష్ఠమవుతుందని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా అస్థిరత ఉండేదని ప్రధాని అన్నారు. గత శతాబ్ద కాలంలో అనేక రంగాల్లో గణనీయమైన మార్పులు తీసుకొచ్చామని చెప్పారు. తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లు కాంగ్రెస్ హయాంలో పాలనను గుర్తించుకోవాలన్నారు. చిన్న పొరపాటు జరిగినా అస్సాం మళ్లీ వెనక బాటపడుతుందని, నిలకడైన అభివృద్ధికి శాంతి, సుస్థిరత అనివార్యమని చెప్పారు. ఎన్నికల సమయంలో ఏఐ జనరేటెడ్ నకిలీ వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు ప్రధాని సూచించారు. తప్పుడు సమాచారం వల్ల ప్రజాస్వామ్య ప్రక్రియకు ఎలాంటి అవాంతరం కలుగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. తిరుగుబాటు సంస్థలు, విద్యార్థి సంఘాలతో సురక్షితమైన ఒప్పందాలు చేసుకోవడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని, దాంతో ఈ ప్రాంతంలో సుదీర్ఘకాలం అశాంతి కొనసాగిందని తెలిపారు.


# స్టాలిన్, విజయ్ నామినేషన్లు దాఖలు






చెన్నై, మార్చి 30 : తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఈ క్రమంలోనే ప్రచారం, నామినేషన్ల పర్వం జోరందుకుంది. తాజాగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, డీఎంకే నేత నామినేషన్ దాఖలు చేశారు. అటు టీవీకే అధినేత, నటుడు విజయ్ కూడా నామినేషన్ సమర్పించారు. వరుసగా మూడు సార్లు కొలతూరు నియోజక వర్గం నుంచి గెలుపొందిన స్టాలిన్ మరోసారి అక్కడ నుంచే తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. నామినేషన్ పత్రాలు సమర్పించిన అనంతరం.. సీఎం రోడ్ షో నిర్వహించారు. "ఢిల్లీకి వ్యతిరేకంగా తమిళనాడు పోరాడుతోంది. ఈసారి గొప్ప విజయాన్ని అందుకోబోతున్నాం" అని స్టాలిన్ పేర్కొన్నారు. ఇక, తమిళగ వెట్రి కళగం అధినేత, నటుడు విజయ్ ఈ ఎన్నికల్లో రెండు అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేస్తోన్న సంగతి తెలిసిందే.. పెరంబూర్, తూర్పు తిరుచ్చి నుంచి బరిలో దిగుతున్నారు. తాజాగా పెరంబూర్ స్థానంలో నామినేషన్ దాఖలు చేశారు. ఆయనను చూసేందుకు అభిమానులు, పార్టీ నాయకులు పెద్దఎత్తున వచ్చారు. "నేను ఎంపిక చేసిన వారు కేవలం ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థులు మాత్రమే కాదు. ప్రజల రక్షకులు కూడా. వారికి మీ మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నా" అని విజయ్ కోరారు. 234 శాసనసభ స్థానాలున్న తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో డీఎంకే 164 స్థానాల్లో బరిలో దిగుతోంది. మరో 70 స్థానాలను కాంగ్రెస్ సహా తమ మిత్రపక్షాలకు కేటాయించింది. అటు టీవీకే అన్ని స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇప్పటికే పలు పార్టీలు తొలి విడత అభ్యర్థుల జాబితాలను విడుదల చేశాయి.

## కువైట్ పవర్‌ప్లాంట్‌పై క్షిపణి దాడి.. భారతీయుడు మృతి



కువైట్, మార్చి 30 : పశ్చిమాసియాలో యుద్ధం రోజురోజుకూ తీవ్రరూపం దాలుస్తోంది. తాజాగా కువైట్‌లోని విద్యుత్, నీటి శుద్ధి కర్మాగారాలపై ఇరాన్ దాడికి పాల్పడింది. ఈ ఘటనలో భారత్‌కు చెందిన ఓ కార్మికుడు మృతి చెందాడు. ఈ మేరకు కువైట్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ క్షిపణి దాడి కారణంగా విద్యుత్, నీటిశుద్ధి కార్మాగారం వద్ద ఓ సర్వీస్ భవనం దెబ్బతిందని కువైట్ అధికారులు తెలిపారు. అయితే, ఈ ప్లాంట్ ఏ ప్రాంతంలోనిదో మాత్రం బయటపెట్టలేదు. ఘటన నేపథ్యంలో టెక్నికల్, ఎమర్జెన్సీ సహాయక బృందాలు అక్కడికి చేరుకున్నాయి. ప్లాంటు నిర్వహణ, అక్కడి పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి.

# తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థలపై 'కాగ్' బాంబ్

### మనుగడ ప్రశ్నార్థకమని హెచ్చరిక




హైదరాబాద్, మార్చి 30 (పోలీస్ నిఘా) : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థల తీరుపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ విస్తుపోయే నిజాలను బయటపెట్టింది. 2023 మార్చి వరకు ఉన్న గణాంకాలను విశ్లేషించిన కాగ్.. రాష్ట్రంలోని మెజారిటీ సంస్థలు నష్టాల ఊబిలో కూరుకుపోయాయని, కనీసం లెక్కలు సమర్పించడంలోనూ తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయని స్పష్టం చేసింది. రాష్ట్రంలో మొత్తం 83 ప్రభుత్వ రంగ సంస్థలు ఉండగా, వాటిలో 16 సంస్థలు ఇప్పటికే మూతపడటం లేదా లిక్విడేషన్ ప్రక్రియలో ఉన్నాయి. మిగిలిన 67 సంస్థల్లో ఏకంగా 49 సంస్థలు తమ వార్షిక ఖాతాలను సమర్పించడంలో జాప్యం చేశాయి. కేవలం 18 సంస్థలు మాత్రమే ఆడిటింగ్‌కు సహకరించగా, వాటి పనితీరును విశ్లేషించిన కాగ్‌గ్భ్రాంతికర విషయాలను వెల్లడించింది. విశ్లేషణకు తీసుకున్న 18 సంస్థల్లో కేవలం 6 సంస్థలు మాత్రమే లాభాల్లో ఉండగా, 11 సంస్థలు భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. 9 సంస్థల నెట్ వర్త్ (నికర విలువ) నష్టాల కారణంగా పూర్తిగా కరిగిపోయింది. మొత్తం మీద ఈ సంస్థల నెట్ వర్త్ రూ. 50,930 కోట్లకు పడిపోవడం గమనార్హం.

**రూ.25 కోట్ల నష్టం..**

ఈ సంస్థల్లో ప్రభుత్వం చేసిన మొత్తం పెట్టుబడులు ?98,572 కోట్లుగా ఉన్నాయి. సింగరేణి కాలరీస్ పై కాగ్ ప్రత్యేక ఆడిట్ నిర్వహించి కీలక అవకతవకలను గుర్తించింది. కొన్ని ఒప్పందాల్లో అవసరానికి మించి డీజిల్ వినియోగించినట్లు గుర్తించారు. కాంట్రాక్టుల్లోని లోపాల వల్ల రూ.251 కోట్ల మేర అనవసర ఖర్చు జరిగింది. నిబంధనల అమలులో వైఫల్యం వల్ల రూ.74 కోట్ల అదనపు భారం పడగా, బొగ్గు రవాణాలో లోపాల వల్ల రూ.25 కోట్ల నష్టం వాటిల్లింది. ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీల పేరుతో రూ.1,078 కోట్ల అదనపు వసూళ్లు జరిగినట్లు కాగ్ ఆక్షేపించింది.

**నియమ నిబంధనలు గాలికి..**

సంస్థల పాలనలో తీవ్ర లోపాలున్నట్లు నివేదిక వేలెత్తి చూపింది. 15 సంస్థల్లో 9 సంస్థలకు స్వతంత్ర డైరెక్టర్లే లేరని.. ఎక్కడా డైరెక్టర్ల సమావేశాలు నిర్వహించలేదని.. 5 సంస్థల్లో ఆడిట్ కమిటీలు, 9 సంస్థల్లో ఔఖీఅ లేకపోవడం గమనార్హం. పర్యావరణ నిబంధనలను పాటించడంలోనూ సింగరేణి విఫలమైందని, ఎఫ్లువెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేయలేదని కాగ్ పేర్కొంది.

**కాగ్ చేసిన కీలక సూచనలు..**

పునఃసమీక్ష: నష్టాల్లో ఉన్న సంస్థల పనితీరుపై ప్రభుత్వం తక్షణమే సమీక్ష నిర్వహించాలి. పెండింగ్‌లో ఉన్న వార్షిక ఖాతాలను వెంటనే పూర్తి చేసి సమర్పించాలి. కాంట్రాక్టుల్లో లొసుగులు లేకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలి. పారిశ్రామిక వ్యర్థాల శుద్ధి ప్లాంట్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలి.

Printed, Published & Owned by Kemoju Madhuri, Plot No.32, 3rd Floor, R.K.Nagar, Attapur, Rajendra Nagar, R.R.Dist., Telangana State, Pin Code:500043, Printed at S.V.Printers, Plot No.32,Ground Floor, R.K.Nagar, Attapur, Rajendra Nagar, R.R.Dist., Telangana State, Pin Code: 500043, Editor : Kemoju Srinivas, RNI No.TELTEL/2016/68720, e-mail: policenigah@gmail.com. Cell: 9133613813, Off: 040-35668279